జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 343 విశాఖపట్నం శనివారం 27 ఆగష్టు 2022 8 పేజీలు వెల : 5.00

విజయవాడ నగరంలో రాఘవయ్య పార్క్ వద్ద గల మన ఆఫీస్ లో స్నేహ గ్రూప్ సభలకు సమావేశాలు నిర్వహించుకునేందుకు 40 మంది వరకు అవకాశం కల్పించబడును.
వివరాలకు సంప్రదించండి
9000621111, 9440137451
76600 27670, 9908991763

## దేశంలోనే తొలిసారి.. సాఫ్ట్ స్కిల్స్‌లో

# ఇది కొత్త అధ్యాయం

### మైక్రోసాఫ్ట్ సర్టిఫికేషన్ ప్రధానోత్సవ కార్యక్రమంలో జగన్



విశాఖపట్టణం:ప్రజాపాలన ప్రతినిధి: విద్యారంగంలో ఇవాళ రాష్ట్రం తరపున గర్వపడే ఓ ఘట్టం జరిగిందని, సాఫ్ట్ స్కిల్స్‌లో కొత్త అధ్యాయానికి తెర తీశామని సీఎం జగన్ తెలిపారు. శుక్రవారం విశాఖపట్టణం పర్యటన సందర్భంగా.. సిరిపురం ఏయూ కాన్వొకేషన్ హాల్‌లో జరిగిన మైక్రోసాఫ్ట్ సర్టిఫికేషన్ ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. మైక్రోసాఫ్ట్ ద్వారా దేశంలో తొలిసారిగా విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ ఇప్పించినట్లు సీఎం జగన్ పేర్కొన్నారు. మైక్రోసాఫ్ట్ ద్వారా 35, 980 మంది విద్యార్థులకు శిక్షణ పూర్తైందని తెలియజేశారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన.. సాఫ్ట్ స్కిల్స్‌లో శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలు దక్కుతున్నాయని యువతకు సూచించారు. ఇప్పటి దాకా 40 విభాగాల కోర్సుల్లో సుమారు 1.62 లక్షల మందికి సాఫ్ట్‌స్కిల్స్‌లో శిక్షణ ఇప్పించినట్లు తెలిపారు. విద్యార్థులపై భారం పడకుండా.. శిక్షణ కోసం ఒక్కో విద్యార్థి మీద రూ.25 వేల నుంచి రూ.50 వేల ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం చేసిందని, ఆ ఖర్చు ఇప్పటివరకు రూ. 32 కోట్లు అని చెప్పారు. రాష్ట్రంలో ప్రతీ విద్యార్థి ప్రపంచంలో పోటీ పడేలా శిక్షణ ఇప్పించినట్లు సీఎం జగన్ పేర్కొన్నారు. చదువు ఉంటేనే పిల్లలు ప్రయోజకులవుతారన్న ఆయన.. విద్యారంగంలో తమ ప్రభుత్వం ఇప్పటికే అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చినట్లు తెలియజేశారు. పిల్లలను బడికి రప్పించే అమ్మఒడి దగ్గరి నుంచి.. నాడు-నేడు, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, జగనన్న విద్యాకానుక, ఇంగ్లిష్ మీడియం.. ఇలా మార్పులెన్నో తెచ్చినట్లు గుర్తు చేశారు.

## ఇంటి నుంచే పని చేసే వాతావరణం..

# భవిష్యత్తుకు అవసరం: మోదీ



న్యూఢిల్లీ ప్రజాపాలన ప్రతినిధి: : భారత దేశ అభివృద్ధిలో కార్మిక, ఉద్యోగ వర్గాలు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. పని చేసేవారికి అనువైన పని ప్రదేశాలు పని వేళలు, ఇంటి వద్ద నుంచే పని చేయడానికి అవకాశం ఉండటం వంటివన్నీ భవిష్యత్తులో చాలా అవసరమని తెలిపారు. అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల కార్మిక శాఖ మంత్రుల జాతీయ సమావేశంలో గురువారం (ఆగస్టు 25న) ఆయన వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా మాట్లాడారు. భారత దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడం కోసం భారత దేశ కలలు, ఆకాంక్షలను సాకారం చేయడంలో దేశంలోని కార్మిక వర్గం పోషించవలసిన పాత్ర చాలా పెద్దదని తెలిపారు. దేశం కోట్లాది మంది కార్మికుల కోసం నిరంతరం ఈ ఆలోచనతో పని చేస్తోందన్నారు. వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాల్లోని కార్మికుల కోసం ఈ కృషి జరుగుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను ప్రస్తావించారు. ప్రధాన మంత్రి శ్రమ యోగి మంధన్ యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్మికుల శ్రమ, కృషిలకు గుర్తింపు లభించే విధంగా ఈ పథకాలు భరోసానిస్తున్నాయన్నారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో 1.5 కోట్ల ఉద్యోగాలను ఎమర్జెన్సీ క్రెడిట్ గ్యారంటీ స్కీమ్ ( అత్యవసర రుణ హామీ పథకం) కాపాడినట్లు ఓ అధ్యయనం వెల్లడించిందన్నారు. ఉద్యోగులు, కార్మికులకు అవసరమైనపుడు దేశం ఏ విధంగా అండగా నిలిచిందో, అదేవిధంగా కోవిడ్ మహమ్మారి నుంచి కోలుకోవడానికి వారు కూడా తమ సంపూర్ణ బలాన్ని వినియోగించాలని పిలుపునిచ్చారు. నేడు భారత దేశ ఆర్థిక వ్యవస్థ మళ్లీ అత్యంత వేగంగా వృద్ధి చెందే వ్యవస్థగా మారిందని, దీనిలో అత్యధిక ఘనత ఉద్యోగ, కార్మిక వర్గానికే చెందుతుందని తెలిపారు.

# కుప్పంపై కక్ష కట్టి దౌర్జన్యాలు చేస్తున్నారు: చంద్రబాబు

### కుప్పంలో చంద్రబాబుకు హారతులు ఇచ్చి స్వాగతం పలికిన మహిళలు



కుప్పం.ప్రజాపాలన ప్రతినిధి: ప్రతిపక్ష నేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు,: మాట్లాడుతూ ఏపీలో ఉన్మాది పాలన సాగుతోంది.రాష్ట్రంలో చిల్లర రాజకీయాలు చేస్తున్నారునిన్నటి కుప్పం ఘటన నేనెన్నడూ చూడలేదువైసీపీ రౌడీ మూకలతో దాడులకు పాల్పడ్డారునిన్న పోలీసుల సాక్షిగానే టీడీపీ కార్యకర్తలపై దాడి జరిగింది పేదలకు అన్నంపెట్టే అన్న క్యాంటీన్లను ధ్వంసం చేస్తారా? పేదల పొట్టగొట్టిన మీకు మాట్లాడే అర్హత లేదు పోలీసుల కనుసన్నల్లోనే అన్న క్యాంటీన్?పై దాడిపోలీస్ వ్యవస్థ భ్రష్టు పట్టడానికి కారణం డీజీపీయే నేరస్థుల పాలన ఎలా ఉంటుందో నిన్న కుప్పం లో చూసాము.33 ఏళ్లుగా ఇక్కడ నుంచి ఎమ్మెల్యే గా ఉన్నాను.కుప్పంలో మోడల్ కాలనీ లో 650 ఇళ్ళు కట్టి ఆదర్శం గా తీర్చి దిద్దాము అదనంగా ఇళ్ళు కట్టే 100 కోట్ల ప్రాజెక్ట్ ను నిలిపివేశారు.కుప్పం పై సీఎం కు అభిమానం ఉంటే నేను 3000 కడితే...అతను 10000 ఇళ్ళు కట్టాలి.కుప్పంలో రింగ్ రోడ్ పనులు నిలిపివేశారు.ఎందుకు కుప్పంపై కోపం?హంద్రీ నీవా పనుల్లో మరో 50 కోట్లు ఖర్చు పెట్టి ఉంటే నీళ్ళు వచ్చేవి.నేను పులివెందులను అభివృద్ధి చేశాను. గండికోట నుంచి నీళ్ల ఇచ్చాను.అన్న కాంటీన్ పై ఎందుకు ఈ ప్రభుత్వానికి కోపం.తమిళ్ నాడు లో అమ్మ క్యాంటీన్ ఉంటే..దాన్ని ఇప్పటికీ స్టాలిన్ కొనసాగించారు.నిన్న ఎస్పీ స్థానికం గా ఉన్నప్పుడే దాడి జరిగింది.ఇంటి వద్ద వందల మంది పోలీసులను పెట్టారు.. ..అదే పోలీసులను అన్న క్యాంటీన్ దగ్గర ఎందుకు పెట్టలేదు?ఈ డీజీపీ నిన్నటి ఘటనకు సమాధానం చెప్పాలి. ఆంధ్ర ప్రదేశ్ పోలీసుల కంటే బ్రిటిష్ వాళ్ళే న్యాయం గా వ్యవహరించారు. జగన్ నుంచి డీజీపీ వరకు ఎవరైనా కుప్పం రండి చూసుకుందాం?టీడీపీ ఫ్లెక్స్ లు ఎందుకు చింపేస్తున్నారు?పోలీసుల తీరు భాదేస్తుంది. నేను 14 ఏళ్లు ఇలాగే ఉండి ఉంటే జగన్ బయట తిరిగేవాడా?ప్రజల్లో చైతన్యం రావాలి...100 కోట్ల తో ఇళ్ల నిర్మాణం ఎందుకు ఆపేశారో వైసీపీ వాళ్ళని అడగాలి అని అన్నారు.

# సుప్రీంలో కీలక ముందడుగు..

## కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారం..



దిల్లీ,ప్రజాపాలన ప్రతినిధి: అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టును ప్రజలకు చేరువ చేసే క్రమంలో కీలక ముందడుగు పడింది.కోర్టు చరిత్రలో తొలిసారి ప్రొసీడింగ్స్ ప్రత్యక్ష ప్రసారం చేశారు. సీజేఐ ధర్మాసనం విచారణ ప్రత్యక్ష ప్రసారానికి జస్టిస్ ఎన్వీ రమణ ప్రత్యేకంగా చొరవ తీసుకున్నారు. ఈ రోజు ఆయన పదవీ విమరణ చేయనున్న నేపథ్యంలో.. అత్యున్నత న్యాయస్థానంలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా అన్ని కోర్టుల నుంచి ప్రత్యక్ష ప్రసారం జరగాలని ఆయన ఆకాంక్షించారు. జస్టిస్ ఎన్వీ రమణ పదవీ విరమణ సందర్భంగా న్యాయవాదులు భావోద్వేగానికి గురయ్యారు. ఆయన పనితీరుపై ప్రశంసలు కురిపించారు. ఆయన ఉన్నత ప్రమాణాలను నెలకొల్పారని కొనియాడారు.

ఉచితాలపై త్రిసభ్య ధర్మాసనం ఏర్పాటు..

ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఇచ్చేఉచిత హామీల అమలు అంశం తేల్చేందుకు సుప్రీం కోర్టు తిసభ్య ధర్మాసనాన్ని ఏర్పాటు చేసింది. 2013 నాటి తీర్పు పునః పరిశీలనకు కోర్టు ఆమోదం తెలిపింది. ఈ ఉచిత హామీల అమలు సాధ్యాసాధ్యాలపై నిపుణుల కమిటీ ఏర్పాటుకు ఆదేశాలిచ్చింది. ఇదంతా ప్రత్యక్ష ప్రసారమైంది. కాగా, ధర్మాసనం ఏర్పాటుపై తదుపరి సీజేఐ నిర్ణయం తీసుకుంటారని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. ప్రస్తుతం ఈ కేసు నాలుగు వారాలకు వాయిదాపడింది.

రాజకీయ పార్టీలు ఇచ్చే ఉచిత హామీల కిందకు ఏం వస్తాయి.. ఏం రావో తేల్చడం చాలా కష్టంగా మారుతోందని మునుపటి విచారణలో సుప్రీంకోర్టు అభిప్రాయపడిన సంగతి తెలిసిందే. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు హామీలు ఇవ్వకుండా అడ్డుకోలేమని తెలిపింది. ఈ ఉచిత హామీల అంశాన్ని తేల్చేందుకు ఓ కమిటీ వేయాలనుకుంటున్నట్లు వెల్లడించింది.

## కోనుప్పలపాడు గ్రామస్థులకు టీడీపీ అండగా ఉంటుంది : నారా లోకేష్



ప్రజాపాలన ప్రతినిధి: : అనంతపురం జిల్లా కోనుప్పలపాడు గ్రామ సర్పంచ్ భర్త రామాంజనేయులును పోలీసులు హింసించడంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పందించారు. కొంతమంది పోలీసులు ఖాకీ డ్రెస్ తీసేసి వైసీపీ డ్రెస్ వేసుకున్నారని విమర్శించారు. శాంతి భద్రతలు గాలికొదిలి టీడీపీ కార్యకర్తల తలలు పగలకొట్టడం, సామాన్యులను చిత్రహింసలకు గురిచేయడం పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు.

డీజీపీ స్పందించాలి

"అనంతపురం జిల్లా యాడికి మండలం కోనుప్పలపాడులో టీడీపీ సర్పంచ్ భర్త రామాంజనేయులును యానిమేటర్‌గా రాజీనామా చేయాలని వైసీపీ నేతలు బెదిరించారు. అందుకు అంగీకరించకపోవడంతో రామాంజనేయులుతో సహా మరో ఆరుగురు గ్రామస్థులపై కేసులు బనాయించారు.



## ఆప్‌పై 29 న విశ్వాస తీర్మానం తెస్తా...

### అసెంబ్లీలో ప్రకటించిన కేజ్రీవాల్

న్యూఢిల్లీ: ప్రభుత్వాలను కూల్చి వేసే సీరియల్ కిల్లర్ బీజేపీ అని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. బీజేపీ ప్రలోభాలకు తమ ఎమ్మెల్యేలు లొంగరని నిరూపించేందుకు ఈనెల 29న విశ్వాస తీర్మానాన్ని ఆమ్ సర్కార్ అసెంబ్లీలో ప్రవేశ పెడుతుందని ప్రకటించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన ఢిల్లీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాన్ని ఉద్దేశించి కేజ్రీవాల్ మాట్లాడుతూ, విశ్వాస తీర్మానం తీసుకురావడం ద్వారా ఒక్క ఎమ్మెల్యేని కూడా బీజేపీ పట్టికెళ్లలేదని నిరూపించదలచుకున్నట్టు చెప్పారు. ఢిల్లీలో ఆపరేషన్ లోటస్ కాస్తా ఆపరేషన్ కీచడ్ (బురద)గా మారనుందని అన్నారు.ఢిల్లీలో ఆప్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు, అవినీతి పేరుతో తమ నేతలను టార్గెట్ చేసుకునేందుకు బీజేపీ ఆపరేషన్ లోటర్ చేపట్టిందని ఆరోపించారు

ఫూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-ka-pool, Hyderabad-500004
https://ambedkarrajaneethi.com Email : ambedkarrajaneethimovement@gmail.com
ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి
బహుజన మిత్రులారా!
జై భీమ్
భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85 % బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి. అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సభ్యులను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నారు. సమస్యలు అర్ధం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు,ఫూలే పోరాట పటిమతో బాబా సాహెబ్ డా.అంబేడ్కర్గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్ధించుకుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.
సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.
ప్రధాన ఆశయాలు
సమసమాజ స్థాపనకు ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి.. కదలి రండి..
1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేదవాడిని ఇంకా పేదవాడుగా... గుడిసెలను ఇంకా పూడి గుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్యకులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2.మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3.ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత ( మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్ ) అని ప్రతిపాదిస్తుంది.
5.డా. బీ.ఆర్.అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం,క్రిస్టియన్,ఎస్సీ,ఎస్టీ,బుద్ధిస్టులకు సేపరేట్ ఎలక్టోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6.సమతా కులం: కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతాకులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సాలతో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.
ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా...వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలిరండి...
కమిటీల నిర్మాణం
రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర,జోనల్,పార్లమెంట్,అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాల నుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది.

# అంబేద్కర్ మహానుభావా..,వైసిపి అరాచకపాలన నుండి రక్షించండి




చీరాల, ఆగష్టు 26, ప్రజాపాలన : రాజ్యాంగాన్ని, రాజ్యాంగ హక్కులను రక్షించండి మహానుభావా అంటూ, చీరాల ముక్కోణం పార్కు సెంటర్లోని,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, టిడిపి యువనేత ఎం.గౌరీ అమర్నాథ్ టిడిపి నేతలతో కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెం నాయుడు ఆదేశానుసారం, బాపట్ల పార్ల మెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సూచనలు అనుసరించి, తెలుగు దేశం పార్టీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి ఎం.ఎం. కొండయ్య ఆధ్వర్యం లో, టీడీపీ యువ నేత యం.గౌరీ అమర్ నాథ్ నాయకత్వంలో, కుప్పంలో జరిగిన ఘటనను నిరసిస్తూ, బాపట్ల జిల్లా,చీరాల నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు కదం తొక్కారు.కుప్పం నియోజకవర్గం నందు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, శాసనసభ్యులైన మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, తన నియోజకవర్గ పర్యటనలో భాగంగా, రెండో రోజున అన్న క్యాంటీన్ ను ప్రారంభిస్తుంటే, యావత్ ప్రపంచం విస్తుపోయేలా, వైసీపీ అల్లరి మూకలు చేసిన విధ్వంసం, దుర్మార్గపు చర్యలకు నిరసనగా, ముందుగా రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంనకు నివాళులర్పించి, రాజ్యాంగబద్ధంగా నడుచుకునేలా, వైసీపీ ప్రభుత్వానికి, వాళ్ల నాయకులకు, మంచి బుద్ధిని ప్రసాదించమని, అంబేద్కర్ కి విజ్ఞప్తి చేస్తూ, వినతి పత్రం అందజేశారు. అనంతరం బస్టాండ్ కూడలిలోని, టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పిం చారు. తెలుగుదేశం పార్టీ చీరాల నియోజకవర్గ ఇంచార్జి మద్దులూరి మాలకొండయ్య ఆధ్వర్యంలో, ఆయన తనయుడు టీడీపీ యువ నేత యం.గౌరీ అమర్నాథ్ నాయకత్వంలో,నిరసన ర్యాలీ నిర్వహించి, అనంతరం గడియారస్థంభం సెంటర్లో మానవహారంగా ఏర్పడి, ప్రభుత్వ వైఖరికి నిరసనగా,రహ దారిపై రాస్తారోకో చేశారు.ఈ సందర్భంగా టీడీపీ యువనేత మద్దులూరి గౌరీఅమర్నాథ్ మాట్లాడుతూ, కుప్పంలో చంద్రబాబును అడ్డుకో వడం, అదేవిధంగా అన్న కాంటీన్ ని ధ్వంసం చేసిన ప్రాంతాన్ని పరిశీలించడానికి వెళుతుంటే, వైసిపీ మూకలు అడ్డు కుని దాడికి పాల్పడేం దుకు యత్నించటం, ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టేలా వ్యవహరించటం, రాజ్యాంగ హక్కులను కాలరాయడమే అన్నారు. రాజారెడ్డి అరాచక పాలనకు సంకేతమని పేర్కొన్నారు.అసలు రాష్ట్రంలో రాజారెడ్డి పాలనలో ఉందా?, లేక రాజశేఖరరెడ్డి పాలన ఉందా....?, పేదలకు పట్టెడ న్నం పెట్టలేని, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికి అధికారంలో ఉండే హక్కు లేదని విరుచుకు పడ్డారు. రాబోయే రోజుల్లో జగన్మోహన్ రెడ్డిని ప్రజలు తరిమికొట్టే పరిస్థితి ఏర్పడేటట్లు, ముఖ్యమంత్రి జగన్, వైసిపి నేతలు వ్యవహరించే తీరుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న ఎంపీ చింతా అనురాధ



అమలాపురం( ప్రజాపాలన) :కాకినాడలో జరిగిన సమావేశంలో పాల్గొని తిరుగు ప్రయాణంలో అమలాపురం వస్తున్న అమలాపురం పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ మురముళ్ల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదాన్ని గమనించి వెంటనే క్షతగాత్రుల వద్దకు వెళ్లి వారిని దగ్గరుండి అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు.అది చూసిన ప్రజాలు అమలాపురం ఎంపీ చింతా అనూరాధ మానవత్వ మూర్తి అని కొనియాడారు

## మరోసారి మానవత్వాన్ని చాటుకున్న కొవ్వలి




నరసాపురం, ఆగస్టు 26 (ప్రజాపాలన ప్రతినిధి) :తన జన్మదిన వేడుకల నిర్వహణ వ్యయాన్ని తగ్గించుకొని ఆ సొమ్మును ఒక నిండు ప్రాణాన్ని కాపాడేందుకు విరాళంగా అందించి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు. పట్టణంలోని జైళ్ళ శాఖలో పనిచేస్తున్న మానుకొండ హరిబాబు, ఇందిర దంపతుల కుమార్తె మానుకొండ అక్షయ ప్రాణాంతకమైన తల భాగంలో ఎముకల పెరుగుదల వ్యాధితో బాధపడుతూ కొవ్వలి ఫౌండేషన్ నిర్వాహకులను సంప్రదించగా దీనిని కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి రామ్మోహన్ నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై తక్షణమే స్పందించిన కొవ్వలి రామ్మోహన్ శుక్రవారం తన జన్మదినం సందర్భంగా జన్మదిన వేడుకల నిర్వహణ విజయాన్ని తగ్గించుకుని మానుకొండ అక్షయ శస్త్రచికిత్సకు నాలుగు లక్షల రూపాయల చెక్కును అక్షయ కుటుంబ సభ్యులకు విరాళంగా అందజేసి తనలో ఉన్న మానవత్వాన్ని, దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. ఈ సందర్భంగా కొవ్వలి రామ్మోహన్ నాయుడును పలువురు పట్టణ ప్రముఖులు, నాయకులు అభినందించారు. అక్షయ కుటుంబ సభ్యులు రామ్మోహన్ నాయుడుకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొవ్వలి ఫౌండేషన్ నిర్వాహకులు కొండా శ్రీధర్, జయలక్ష్మి, నిమ్మకాయల నీలిమదేవి, యర్రంశెట్టి నాగేశ్వరరావు, సంకు భాస్కర నాయుడు, గుగ్గిలపు సూర్యనారాయణ, సందక సురేష్, రాట్నాల నాగేశ్వరరావు, చెక్కల సత్యదేవ్, కొండవీటి త్రిమూర్తులు, దినేష్, వర్మ, రామకృష్ణ, హరి, రాయుడు, వినోద్, బాబా, అవినాష్, రాకేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### పెంటపల్లిలో తాటాకిల్లు దగ్ధం జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం నిత్యవసర వస్తువులు కూరగాయలు పంపిణీ



గోకవరం ఆగస్టు 26: ప్రజాపాలన ప్రతినిధి: తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం రంప యర్రంపాలెం శివారు పెంటపల్లి గ్రామంలో ఒక నిరుపేద కుటుంబానికి చెందిన కింతాడ లక్ష్మి(66) వృద్ధురాలి తాటాకిల్లు కరెంటు షాక్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైపోయింది. కట్టు బట్టల తప్ప మిగతా వస్తువులన్నీ పూర్తిగా బూడిద అయిపోయాయి. విషయం తెలుసుకున్న గోకవరం తెలుగుదేశం పార్టీ నాయకులు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం నిత్యవసర వస్తువులు కూరగాయలు అత్యవసరంగా అందజేశారు. ఈ కార్యక్రమంలోజగ్గంపేట నియోజకవర్గం ఐటిడిపి ఛాంపియన్ ఉంగరాల గణేష్,టీడీపీ సీనియర్ నాయకులు పిల్లా చంటిబాబు గారు, గోకవరం టౌన్ ప్రెసిడెంట్ పోసిన వర ప్రసాద్, ఐటీడిపి మండలం ఛాంపియన్ బత్తుల శ్రీనివాస సారంగదరుడు స్ బాబు మండలం యూత్ వైస్ ప్రెసిడెంట్ కోనా శివ నాయుడు, టీడీపీ మండలం సీనియర్ పెంటపల్లి నాయకులు గంగబాబు,అలేలుయ్యా కృష్ణ, గంగాధర్, రాంబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే, వైసీపీ ఇన్చార్జిల కృషి ప్రశంసనీయం: ఆర్.బి.కె చైర్మన్ కావూరి రమణారెడ్డి



చీరాల, ఆగష్టు 26, ప్రజాపాలన : కల్తీ ఎరువులు కొని రైతులు మోసపోకుండా, నాణ్యమైన ఎరువులను, రైతులకు తక్కువధరకే అందిం చాలని లక్ష్యంతో, ప్రభుత్వం ఆర్బికేల ద్వారా ఎరువుల బస్తాలను విక్రయించటం హర్షణీయమని, ఎమ్మెల్యే కరణం బలరాం వైసిపి నియోజక వర్గం వెంకటేష్ లు తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ ప్రశంసనీయమని,వ్యవసాయ సలహా మండలి (ఆర్ బి కే) చైర్మన్ కావూరి రమణారెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.చీరాల మండలంలోని దేవినూతల పంచాయతీలోని ఆర్‌బి కే సెంటర్లో, రైతులకు విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న ఎరువుల బస్తాలను వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల కు నాణ్యమైన ఎరువులను అందజేయటమే లక్ష్యంగా, ప్రభుత్వం ఆర్ బి కే ల ద్వారా విక్రయిస్తుందని తెలియజేశారు. చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, వైసిపి చీరాల నియోజకవర్గ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు, చీరాల నియోజకవర్గ రైతులంద రికీ, నాణ్యమైన ఎరువులు అందేలా తీసుకుంటున్న శ్రద్ధ ప్రశంసనీయమన్నారు. ఆర్‌బి కె ల ద్వారా రైతులకు రవాణా ఖర్చు లు తగ్గుతాయని, కంపెనీ రేటుకే విక్రయించటం జరుగుతుందని,కనుక రైతులందరూ ఆర్ బి కె ద్వారా,ఎరువులను కొనుగోలు చేయాలని, ఛైర్మన్ రమణా రెడ్డి సూచించారు. కార్యక్రమంలో ఆర్ బి కే అధికారిణి మధుప్రియ మరియు రైతులు పాల్గొన్నారు.

## సేవకు ప్రతిరూపం మదర్ థెరిసా : పేరాల హైస్కూల్ హెచ్.ఎం.బి.సాల్మన్ రాజు



చీరాల, ఆగష్టు 26, ప్రజాపాలన : సేవకు ప్రతిరూపం మదర్ థెరిసా అని పేరాల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్ రాజు అన్నారు.పేరాల హైస్కూల్ లో శుక్రవారం మదర్ థెరిస్సా జయంతి కార్యక్రమంలో భాగంగా, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సాల్మన్ రాజు మాట్లాడుతూ,ప్రేమ, ఆప్యాయతలతో ఈ ప్రపంచాన్ని అందంగా మార్చగలమని, భావించిన వ్యక్తి సెయింట్ మదర్ థెరిస్సా అన్నారు.ఎక్కడో కొసోవోలో ఆగస్ట్ 26, 1910 తేదిన పుట్టిన ఆగ్నస్ గోక్షా బొజాక్షు..(మధర్ థెరిస్సా)భారతదేశం వచ్చి, ఇక్కడి వ్యథార్థ జీవులకు అమ్మగా మారిందన్నారు. అనాథలను, వ్యాధిగ్రస్తులను అక్కున చేర్చుకుని, ప్రేమతో వారి బాధలను నయం చేసిందన్నారు. కోల్ కతాలో మిషనరీ ఆఫ్ చారిటీని స్థాపించి, దాని సేవలను ప్రపంచవ్యాప్తంగా విస్తరించేలా చేసిందని, అందుకే అందరికీ ఆమె మదర్ అయిందని అన్నారు. 1979లో నోబెల్ శాంతి బహుమానాన్ని, భారత రత్న పౌర పురస్కారాన్ని ఆమె అందుకున్నారని చెప్పారు.అలాంటి వారి జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, గాంధీ యల్లమందే శ్వర రావు, వెలుగొండారెడ్డి, భానుచంద్రమూర్తి, మాధవి సుశీల, శివవరప్రసాద్, చంద్ర శేఖర్, కుమార్, రమణా రావు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పూడ్చిపెట్టిన మృతదేహానికి శవ పంచనామా



కారంపూడి.. ఆగష్టు 26...ప్రజాపాలన.. ప్రతినిధి... మండలంలోని పేట సన్నె గండ్ల గ్రామ శివారులోని స్మశాన వాటికలో పూడ్చిపెట్టిన మృతదేహానికి పంచనామా శుక్రవారం జరిగింది. పేట సన్నెగండ్ల గ్రామం పోతురాజు గుట్టకు చెందిన మంద మేరి గ్రేస్ (మరియమ్మ) బెంగళూరుకు చెందిన సునీల్ తో 2015 లో వివాహం జరిగింది. సునీల్ కు అక్రమ సంబంధం ఉండడంతో తరచుగా భార్యాభర్తల మధ్య వివాదం చోటుచేసుకుంది. మేరిగ్రేస్ అనారోగ్యనికి గురైంది. సునీల్ బెంగళూరులోనే వైద్యం చేపిస్తున్నాడు. ఆరోగ్యం పూర్తిస్థాయిలో క్షీణించడంతో తన అన్న ఆదాముకు సమాచారం ఇవ్వడంతో మేరిగ్రేస్ ను పేట సన్నెగండ్ల గ్రామం పోతురాజు గుట్టలోని తన నివాసానికి తీసుకువచ్చారు. నరసరావుపేటలో వైద్యం చేపిస్తుండగా మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్యం చేపిస్తుండగా మేరీ గ్రేస్ మృతి చెందింది. సునీల్ నకిలీ మందులు వాడి తన చెల్లెలు మృతికి కారణమైనట్లు పోలీసులకు తెలిపిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు గతంలో ఈ కేసు విషయం స్పందనలో ఎస్పి రవిశంకర్ రెడ్డికి ఫిర్యాదు చేయడంతో స్పందించిన ఆయన శవపంచనమాకు అధికారులకు ఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు గుంటూరు ఫోరిన్స్ డిపార్ట్మెంట్ వైద్యులు %ఎ% కృష్ణమూర్తి,%వీ% రమేష్ బాబులు శవ పంచనామా చేశారు.%=ఖీూా% ల్యాబ్ కు పంపి నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు వైద్యులు కృష్ణమూర్తి తెలిపారు. శవపంచనామాలో సర్కిల్ ఇన్స్పెక్టర్ జయశంకర్, తాహసిల్దార్ శ్రీనివాసరావు, ఎస్ఐ రామాంజనేయులు, పోలీస్ సిబ్బంది, వీఆర్వోలు తదితరులు ఉన్నారు.

## దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం



మచిలీపట్నం క్రైం : 26 ఆగష్టు ప్రజాపాలన :వినాయక చవితి సందర్భంగా గణేష్ విగ్రహాల ప్రతిష్ట, నిమజ్జనాలకు సంబంధించి పోలీసు వారు ఆంక్షలు అమలు చేస్తున్నారని కొందరు చేస్తున్న ప్రచారం అవాస్తవం. ఇలాంటి దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.ప్రజలు గణేష్ విగ్రహాలను వారి వారి మండపాలలో స్వేచ్ఛగా ప్రతిష్టించుకోవచ్చు. అంతేకాకుండా నిమజ్జనం సమయంలో ఊరేగింపు కూడా ప్రశాంతంగా నిర్వహించుకోవచ్చు. సదరు నిమజ్జనం తేదీ ,సమయం, మరియు విగ్రహాన్ని ప్రతిష్టించే మండపాలకు సంబంధించిన సమాచారం పోలీసు వారికి తెలియపరచడం ద్వారా తగిన భద్రత కల్పించడం జరుగుతుంది.నిమజ్జనం రోజున ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించి నిమజ్జనంకు ఎలాంటి ఇబ్బంది లేకుండా జరగటానికి, మరింత సౌకర్యవంతంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించు కోవడానికి జిల్లా పోలీస్ వారితో వినాయక విగ్రహ నిర్వహణ కమిటీ సభ్యులు తగిన సమాచారం తెలియజేయవలసిందిగా కోరుతున్నాం. ఈ సందర్భంగా ఎవరైనా అనవసర వార్తలను దుష్ప్రచారం చేయాలని చూస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ పి జాషువా హెచ్చరించారు.

## గ్రామీణాభివృద్ధిలో చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ సేవలు అభినందనీయం



గుంటూరు,ప్రజాపాలన ప్రతినిధి – ఆగన్స్ట 26 : ఉమ్మడి గుంటూరు, ఉభయగోదావరి జిల్లాల పరిధిలోని పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ సేవలు ఎంతో అభినందనీయమని చాంబర్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఆతుకూరి ఆంజనేయులు అన్నారు. చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ గోరంట్ల శాఖ చీఫ్ మేనేజర్ చిలక నాగేశ్వరరావు, సీనియర్ చీఫ్ మేనేజర్ పి అమర్నాథ్ రెడ్డి, బిఎస్ఎన్ఎల్ గుంటూరు జిల్లా సలహా కమిటీ సభ్యులు మరియు విజయవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మ రాజు చలపతిరావు ల ఆధ్వర్యంలో శుక్రవారం చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో బ్యాంకు వార్షిక నివేదిక పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు చీఫ్ మేనేజర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు, ఉదయ గోదావరి జిల్లాలో తమ బ్యాంకు 232 శాఖలతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అన్ని వర్గాల ప్రజలకు, ప్రధానంగా రైతులకు సేవలందిస్తున్నామన్నారు. జాతీయ బ్యాంకుల కన్నా చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకులలో సీనియర్ సిటీజన్ ల డిపాజిట్లపై అధిక వడ్డీ చెల్లిస్తుందన్నారు. అక్షయ టర్మ్ డిపాజిట్ పై 6.45 శాతం,6.95 శాతం వడ్డీ అందజేస్తున్నామని, తక్కువ వడ్డీతో రైతులకు వ్యవసాయ రుణాలు, గోల్డ్ లోన్ లు అంద చేస్తున్నామన్నారు. డిపాజిట్లపై అధిక వడ్డీ, రుణాలపై తక్కువ వడ్డీ కలిగిన బ్యాంకు తమదేనని, అన్ని వర్గాల ప్రజలు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని చిలక నాగేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఆతుకూరి ఆంజనేయులు ను ఘనంగా సన్మానించారు.

## వ్యాపార వేత్త రామినిడి రామాంజనేయులు వాహనాలకి నిప్పు పెట్టిన దుండగులు

**సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు**



వినుకొండ ఆగష్టు 26 (ప్రజాపాలన ప్రతినిధి):వినుకొండ పట్టణంలోని విష్ణుకుండి నగర్ లో గుర్తు తెలియని దుండగులు రెచ్చిపోయారు. విష్ణుకుండి నగర్?కి చెందిన వ్యాపార వేత్త రామినిడి రామాంజనేయులు వాహనాలు ఇన్నోవా కారు, బైక్, స్కూటీకి నిప్పు పెట్టి తగులపెట్టారు. తన ఇంటి ముందు పార్కింగ్ చేసి ఉన్న వాహనాలను తెల్లవారుజామున చూసేసరికి ఖాళీ బూడిద అయ్యాయి.విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పట్టణ సిఐ అశోక్ కుమార్ కి సూచించారు.

## అభివృద్ధిలో సెంట్రల్ ను అగ్రగామిగా నిలపడమే ధ్యేయం: ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : సెంట్రల్ నియోజకవర్గాన్ని ప్రగతిలో ప్రథమ స్థానంలో నిలిపే విధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. 61 వ డివిజన్ దేవినేని గాంధీపురంలోని క్రాస్ రోడ్లకు రూ. 9.89 లక్షల నిధులతో యూజీడీ మరియు ఎలక్ట్రిసిటీ కాలనీలో రూ. 7.68 లక్షల నిధులతో యూజీడీ లైన్ల పనులకు డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఉమ్మడి రమాదేవితో కలిసి శుక్రవారం ఆయన భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ తదనుగుణంగా మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు వెల్లడించారు. గత చంద్రబాబు పాలనలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ఈ అభివృద్ధి రాబోయే రోజులలో ఇదే విధంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏఈ అరుణ్ కుమార్, నాయకులు అలంపూర్ విజయ్, నాళం బాబు, ఆర్.ఎస్.నాయుడు, రంగారెడ్డి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## తాళ్లపాలెం పంచాయతీలో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మాజీ మంత్రివర్యులు పేర్ని నాని



మచిలీపట్నం టౌన్ : 26 ఆగన్స్ట ప్రజాపాలన :బందరు మండలం తాళ్లపాలెం గ్రామంలో 2 కోట్ల 44 లక్షల 50 వేల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన మాజీ మంత్రివర్యులు స్థానిక శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని) శుక్రవారం ఆయన తాళ్లపాలెం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నాడు నేడు పేస్టు 2 కింద అదనపు తరగతి గదులకు భూమి పూజ చేశారు,గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్, లకు ప్రారంభోత్సవాలు చేశారు .వైయస్సార్ కాలనీ నందు అంగన్వాడీ భవనం, ఆర్వో ప్లాంట్ మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు నూతన తరగతి గదులను మరియు ఆర్ఫనైజ్ హెూం ను ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో తాళ్లపాలెం సర్పంచ్ మధిర అశ్విని , ఎక్స్ సర్పంచ్ వాలిశెట్టి రవి శంకర్ కానూరు ఎంసీఏ అధ్యక్షులు బాబు మాజీ జడ్పిటిసి లంకె వెంకటేశ్వరరావు మాజీ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ బోర విఠల్ , మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోట సత్యనారాయణ , కృష్ణాజిల్లా కో ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ గడిదేశీ బాలజేసు పాతపాటి దేవా , గౌరవ సర్పంచులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దలు కార్యకర్తలు అభిమానులు వివిధ శాఖ అధికారులు గ్రామ సచివాలయ సిబ్బంది మరియు గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎస్సీ కమిషన్ చైర్మన్ ,అంబేద్కర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన దళితనాయకులు



బద్వేల్,ప్రజాపాలన ప్రతినిధి : ఏస్సి కమిషన్ చైర్మన్ గా ఏడాది పూర్తి అయిన సందర్భంగా డాక్టర్ విక్టర్ ప్రసాద్ కు ఘనంగా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆయనను కొనియాడారు . బుధవారం నాడు అంబేద్కర్ విగ్రహం దగ్గర అంబేద్కర్ చిత్రపటానికి ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ కి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు నాయకుడు మాల మహానాడు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగ దాసరి చిన్న రాయుడు మాట్లాడుతూ దళితుల సమస్యల పట్ల రాజులేని పోరాటం చేస్తూ దళితుల సమస్యలను పరిష్కారమే ద్యేయంగా పనిచేస్తున్న చైర్మన్ కి అభినందనలు తెలియజేస్తూ సమర్ధవంతమైన నాయకుని నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. నేనున్నానంటూ రాష్ట్రమంత సుడిగాలి పర్యటన తిరుగుతూ వారి సమస్యల పరిష్కార ధ్యేయంగా పనిచేస్తున్న విక్టర్ ప్రసాద్ ని కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మునయ్య అంబేద్కర్ రాజ్యాధికార సమితి తాలూకా అధ్యక్షులు పిచ్చయ్య మండల అధ్యక్షులు ప్రసాద్ రాసాయిపేట సర్పంచ్ సుబ్బారాయుడు దళిత నాయకులు చిన్నప్ప గురయ్యా తదితరులు పాల్గొన్నారు..

## ప్రతి కుటుంబానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మో హన్ రెడ్డి అండ: ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



చందర్లపాడు ఆగస్ట 26ప్రజాపాలనప్రతినిధిగ్రామం లో "గడపగడపకు -మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగాసచి వాలయం-1 పరిధిలో శాసనసభ్యులు డాక్టర్ మొం డితోక జగన్ మోహన్ రావు ప్రతి ఇంటికీ తిరుగుతూ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల క రపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథ కాలు అందిస్తూ ప్రతి కుటుంబానికి ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి అండగా నిలుస్తున్నారని , ఏ ఇంటికి వెళ్ళినా ప్రభుత్వ సంక్షేమ పథకాలు- ప్రభుత్వ పని తీరుపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని చె ప్పారు ,గ్రామంలో నెలకొన్న చిన్న చిన్న సమస్యలను కూడా వెంటనే పరిష్కరించేందుకు ప్రజల వద్దకే తమ ప్రభుత్వం వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రా మ సర్పంచ్ కస్తాల పున్నమ్మ , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెలగపూడి వెంకటేశ్వరరావు , పార్టీ నాయకు లు యార్లగడ్డ సత్యనారాయణ ప్రసాద్ , కందుల నాగే శ్వరరావు, జానకి రామయ్య తదితరులు పాల్గొన్నా రు .

## జస్టిస్ నూతలపాటి వెంకటరమణకి శుభాకాంక్షలు తెలిపిన బార్ అసోసియేషన్ సభ్యులు



నందిగామ ఆగస్టు 26 ప్రజాపాలన ప్రతినిధి:భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవి విరమణ చేయుచున్న జస్టిస్ నూతలపాటి వెంకటరమణకి నం దిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నె కంటి జీ వరత్నం ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేసినా రు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఎర్రం రె డ్డి బాబురావు, మన్నెం, నారాయణ రావు పింగళి ల క్ష్మీ నరసింహారావు , షేక్ కరీముల్లా.సాంబ శివ యాద వ్ వై వీరబాబు గూగులోత్ రామారావు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు

## శ్రీ దత్తా హాస్పిటల్ 6వ వార్షికోత్సవ వేడుకలో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట.ఆగస్టు 26.(ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఉదయం ప్రకాష్ నగర్ లోని శ్రీ దత్తా హాస్పిటల్ 6వ వార్షికోత్సవ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంను జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ హాస్పిటల్ ప్రారంభించిన నాటి నుంచి నేటి వరకు ఎన్నో రకాల సేవ కార్యక్రమాలతో ప్రజలకు చేరువైందన్నారు. ఇవాళ నరసరావుపేట 40 హాస్పిటల్స్ వచ్చాయి అని.. గుంటూరు విజయవాడ వెళ్లే పని లేకుండా అన్ని రకాల చికిత్సలు ఇక్కడే జరుగుతున్నాయి అన్నారు. ఇలాగే రానున్న రోజుల్లో కూడా దత్తా హాస్పిటల్ మరిన్ని సేవలు అందించాలి అని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా దత్తా హాస్పిటల్ అధినేత కపలవాయి విజయ్ కుమార్ , డాక్టర్ కృష్ణ కాంత్ , డాక్టర్ జ్ఞానేశ్వరి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ని ఘనంగా సత్కరించారు..

# చదివిద్దాం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్వో ప్లాంట్ షెడ్ నిర్మాణం



నరసరావుపేట. ఆగస్టు 26,( ప్రజాపాలన ప్రతినిధి):చదివిద్దాం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆరో ప్లాంట్ షెడ్డు నిర్మాణం జరుపుకొనుటకు 40 వేల రూపాయలు నగదు అందజేశారు. శుక్రవారం నరసరావుపేట పట్టణంలోని ప్రకాష్ నగర్ నందు తిలక్ మున్సిపల్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రకాష్ నగర్ తిలక్ స్కూల్ నందు " చదిద్దాం ట్రస్ట్ నెలవారీ కార్యక్రమములో భాగంగా " పాఠశాల స్కూల్ వారు తిలక్ స్కూల్ లోని వాటర్ ప్లాంట్ షెడ్డు నిర్మాణం కొరకు చదివిణం ట్రస్ట్ ద్వారా 40 వేల రూపాయలు సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ఓ ప్లాంట్ షెడ్డును కొత్త ప్రభాత్ కొత్త సాహితీ, , మోర సంగ్రామ్ ప్రతాప్ ,( సాఫ్ట్వేర్ ఇంజనీర్) వీరి చేతుల మీదగా ఈ ఆర్ ఓ షెడ్ ను ప్రారంభించారు. అలాగే %వీూజు% ఫస్ట్ ఇయర్ చదువుతున్న తేజ విద్యార్థికి చదువు నిమిత్తం ఐదు వేల రూపాల ని ప్రస్తుత తరపున అందజేశారు. ఈ సందర్భంగా షెడ్ల నిర్మాణానికి 40000 ఆర్థిక సాయం చేసిన పాఠశాల విద్యాలయం అని ట్రస్ట్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా చదివిద్దాం ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మోర ఉమా ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ప్రతి నెల ట్రస్టు ద్వారా విద్యావిషయక, కార్యక్రమాలు పాఠశాల అభివృద్ధికి కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా తెలియజేశారు. కొత్త ప్రభాత్ మాట్లాడుతూ విద్యార్థులందరూ బాల్య దశ నుంచే చదువుకొని మంచి పౌరులుగా ఎదగాలని రోబోటిక్స్ ఎయిర్ కూలింగ్ ఇంటిలిజెంట్ అనే శాస్త్ర సాంకేతిక రంగాల్లో అది అవకాశాలు తెచ్చుకోవాలని తెలియజేశారు. ఈరోజు ట్రస్ట్ ఫౌండర్ సంగ్రామ్ పుట్టినరోజు సందర్భంగా తోడు నీడ వృద్ధాశ్రమం నందు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ జ్యోతి కిరణ్, మోర ప్రతాపరెడ్డి, కార్యదర్శి మోర ఉమాదేవి ఏ, ఏ మధు కుమార్, ట్రస్టు సభ్యులు ప్రసన్న, పాఠశాల హెచ్ఎం నరసింహారావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ డ్రైవ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట.ఆగస్టు 26(ప్రజాపాలన ప్రతినిధి ): నరసరావుపేట పట్టణంలోని భువన చంద్ర టౌన్ హాల్లో శుక్రవారం నాడు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారు ఏర్పాటు చేసిన మెగా జాబ్ డ్రైవ్ ను గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చాలా మంది ఉద్యోగాలు వచ్చినా జాబ్ లో జాయిన్ అవ్వడంతో లేదు అని.. దూర ప్రాంతాల్లో అవకాశం రావడమే కారణంగా చెప్తున్నారు అని అన్నారు. ప్రాంతాలతో సంబంధం లేకుండా ఎక్కడ అవకాశం వచ్చిన వెళ్లి పని చేయాలని కోరారు. అప్పుడే ఉద్యోగంలో రాణించగలము అన్నారు. ఒక్కసారి నిలదొక్కుకుంటే ఏ ప్రాంతంలో ఐనా ఉద్యగం చేయగలరు అని సూచించారు. తక్కువ జీతంతో ప్రయాణం ప్రారంభించి ఇవాళ మేనేజర్ స్థాయిలో అనేక మంది ఉ న్నారు అని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చిట్టిబాబు గారు, %ఞ=ఞూ% పీడీ , స్కిల్ డవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాల విలీనంపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా




వీరులపాడు ఆగస్టు 26 ప్రజాపాలన ప్రతినిధిమండల పరిధిలోని చౌటపల్లి గ్రామంలోతరగతుల విలీనంపై ఎంపీపీ ఎస్ విద్యార్థులు ఆందోళన చేపట్టా రు.గ్రా మంలో ఎంపీపీ ఎస్ పాఠశాలలోని మూడు నాలుగు ఐదు తరగతుల విద్యార్థులను స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఎస్ ఎ ఫ్ ఐ నందిగామ డివిజన్ ఆధ్వర్యంలో పాఠశాల ఎదు ట ఆందోళన చేపట్టారు. విద్యార్థులు గత ఐదు రోజు లుగా ఆందోళన నిర్వహిస్తున్నప్పటికీ అధికారులు స్పందించడం లేదంటూ తల్లిదండ్రులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## మాజీమంత్రి కొత్తపల్లితో కుడిపూడి భేటీ





నరసాపురం, ఆగస్టు 26 (ప్రజాపాలన ప్రతినిధి) : తన రాజకీయ ఎదుగుదలలో శెట్టిబలిజ సోదరుల సహకారం ఎనలేనిదని మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. శుక్రవారం పట్టణంలోని కొత్తపల్లి నివాసంలో ఉభయ రాష్ట్రాల శెట్టిబలిజ సంఘం అధ్యక్షులు కుడిపూడి సూర్యనారాయణరావు సుబ్బారాయుడుతో భేటీ అయ్యారు. శెట్టిబలిజ సంఘీయులు చేపట్టే ఏ కార్యక్రమానికైనా తన పూర్తి సహకారం ఉ ంటుందని సుబ్బారాయుడు స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన అనంతరం ఉ భయగోదావరి జిల్లాలలో కాపులు, శెట్టిబలిజలు నిర్ణయాత్మక శక్తిగా ఉ న్నారని అన్నారు. కుడిపూడి సూర్యనారాయణ మాట్లాడుతూ నీతి, నిజాయితీ, నిబద్ధతకు సుబ్బారాయుడు మారుపేరని కొనియాడారు. త్వరలో ఓసి, బిసి, ముస్లిం, మైనార్టీ వర్గాలను కలుపుకుని ఐక్యవేదిక ఆధ్వర్యంలో కోనసీమలో భారీ బహిరంగసభ నిర్వహించనున్నామని తెలిపారు. ఉ భయగోదావరి జిల్లాలలో 30 అసెంబ్లీ స్థానాల సాధనే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కలువకొలను తాతాజీ, ముచ్చర్ల శ్రీరామ్, పశ్చిమగోదావరి జిల్లా శెట్టిబలిజ సంఘం అధ్యక్షులు కుక్కల శ్రీనివాస్, నాయకులు గూడూరి హనుమంతరావు, కుడుపూడి శ్రీనివాసరావు, చెల్లుబోయిన వాసుబాబు, గుత్తుల బలిచక్రవర్తి, గుత్తుల శ్రీనివాస్, దొంగ మురళి, దొంగ పద్మారావు, వేంద్ర వెంకట్ నారాయణ, పైలా వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత ఘనంగా కొవ్వలి జన్మదిన వేడుకలు



నరసాపురం, ఆగస్టు 26 (ప్రజాపాలన ప్రతినిధి) :నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలను శుక్రవారం స్థానిక నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జన్మ దిన వేడుకలలో తెదేపా నాయకులు, కార్యకర్తలు ఏర్పాటుచేసిన భారీ కేకును పొత్తూరి రామరాజు కట్ చేసి పార్టీ నాయకులకు తినిపించారు. నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై కొవ్వలి రామ్మోహన్ నాయుడుకు తమ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, సంకు భాస్కర నాయుడు, జోగి పండు, గుబ్బల నాగరాజు, ఆకన సుబ్రహ్మణ్యం, పొన్నాల నాగబాబు, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, ఎండి మౌలాలి, సంధి నరసింహారావు, గుగ్గిలపు సూర్యనారాయణ, కోటిపల్లి ఆనందరావు, మహిళా నేతలు కొలచన శ్రీ పద్మ, తిరుమాని శశిదేవి, బస్వాని నాగమణి, బొరా చిన్నాయమ్మ, పెమ్మాడి శశి, భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


## మనం గెలవాలంటే

"మన సంస్థలను మనమే నిర్మించుకోవాలి "

బహుజన రాజ్యాధికార స్థాపనకు ప్రజాపాలన పేపర్ ని నియోజకవర్గాల వారీగా కనీసం 10 పేపర్లు అంతకంటే ఎక్కువ పేపర్లు ఆయా నియోజకవర్గాల్లో వెళ్ళేటట్టుగా నాయకులు బాధ్యత తీసుకునేటట్టుగా చేయవలెను.

బాధ్యత తీసుకునే వారికి వారి ద్వారా వచ్చిన అడ్వర్టైజ్మెంట్స్ లో 60 శాతం వారికి ఇవ్వబడును.

ఈ దిగువన తెలిపిన నాయకులు బాధ్యత తీసుకుంటున్నారు..

మిగిలిన వారు కూడా బాధ్యత తీసుకోగలిగితే మన వాయిస్ వెళ్లి గెలవడానికి సహాయకారిగా ఉంటుంది.

**Sivabhagyarao Bahujan IRS-vrs**
Chairman
**Prajapalana**

Jai puley Jai Bheem Jai bharath

ఈ దిగువ తెలిపిన పార్స్ సభ్యులకు ప్రజాపాలన పేపరు పంపబడును

| S.NO | NAME | DESIGNATION | PLACE |
|---|---|---|---|
| 1 | DR. Guduru Seethamahalaxmi | CWC MEMBER, AP State Incharge PARS | Vizag |
| 2 | Gunji Narasimharao | CWC MEMBER, PARS | Nellor |
| 3 | Dr. P.Paramasivan | State Vice President, Tirupathi & Chittoor PARS | Tirupathi |
| 4 | Nammi Apparao | PARS AP State Co-ordinator | Vijayawada |
| 5 | A. Balaram | AP State Co-ordinator, PARS | Pileru |
| 6 | K.Vara Prasad | AP State Secretary, Retd Teachers Vibhagamu, PARS | Bapatla |
| 7 | S.Tirupal | AP State Secretry,NGO Vibhagamu Ananthapur & Hindupur PARS | Ananthapur |
| 8 | Dasari Shyam Living Stone | Vice President, Retired Teachers Vibhagamu PARS | Bapatla |
| 9 | Kagita Achyut Puley | AP State Secretary Eluru, Machilipatnam PARS | Eluru |
| 10 | Repudi Doraka Vani | State Secretary,Humanrights Vibhagamu, Guntur &Narsaraopeta PARS | Guntur |
| 11 | Jada Vijay Kumar | Parliament President, Retd Employees Vibhagamu, PARS | Ongole |
| 12 | Mundlapati Pichiah | President,Badvel Assembly PARS | Badvel |
| 13 | P.Prakasham | Branch Manager,Sneha MACS Ponnur | Ponnur |
| 14 | Sudheer | Reporter | Narasaraopeta |
| 15 | Ratna Raju | Reporter | Nandigama |
| 16 | A.Punnarao | CEO, SNEHA MACS | Vizag |
| 17 | Ch. Chiranjeevi | Sneha Club, Ex Governor | Vizag |
| 18 | Katikala Ravi Kumar | AP State Co-ordinator, PARS | Guntur |
| 19 | P.Anand | Accounts Assistant Officer, AP Genco | Nellor |
| 20 | Kakani Prasada Rao | Assembly President, PARS | Penamalur |
| 21 | Loda Apparao | Assembly President, PARS | Rajamundry Rural |
| 22 | Stalin Babu | Assembly President, PARS | Prattipadu |
| 23 | Jakkala Krupa kumar | Presidnent of Minority section | Prodduturu |
| 24 | Kamalapuram Kiran | President of Ex.Service Man section | Jammalamadugu |
| 25 | Kommalapati Anjaneyulu | President of Building Construction Union | Kamalapuram |
| 26 | Gollapalli bhaskar | President of Education Vibhagamu | Kadapa Dist |
| 27 | Suneetha | President of Women's Vibhagamu | Pileru |
| 28 | Gangadhar rao Nukasani | Pars | Ongole |
| 29 | Nagendra Nayak | State Secretary of Engineering Vibhagamu | Kadapa |
| 30 | Bima Mahesh | Reporter | Amalapuram |
| 31 | Sri Savarala Ganesh | President of the Unorganized Labor Union | Division Chodavaram |
| 32 | P.Siddartha Ambedkar | Coordinating committee of Youth Associastions | Malkapuram |
| 33 | Ravada Satyanarayana | President of Unorganized sector workers union | Nathavaram |
| 34 | D.siva | Blood donors vibhagamu working president | Thagarapuvalasa |
| 35 | Sri Uppina Valasa Rao | President of youth organization | Srihari puram |

Please contact this No:8886022523 Krishna veni , Appajee 9000621111 (Prajapalana Telugu Daily)

# ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 27, ఆగష్టు 2022


## లేబర్ కోడ్లపై కార్మిక లోకం కన్నెర్ర

కార్మికుల హక్కుల్లో పని గంటలు, వారాంతపు సెలవులు, పండగ సెలవులు, లీవులు, భద్రత, ఆరోగ్య సౌకర్యాలు ప్రధానమైనవి. ఇప్పటికే ఈ హక్కుల అమలు అరకొరగా వుంది. యూనియన్లు లేనిచోట కార్మికులు వీటిని అమలు చేయించుకోలేక పోతున్నారు. ఇటువంటి సమయంలో లేబర్‌కోడ్‌ల లోని వీటికి సంబంధించిన అన్ని రూల్స్‌ను లేదా కొన్ని నిబంధనలను నిలిపివేసే అధికారం...కోడ్‌ల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వచ్చింది. కొత్తగా స్థాపించే పరిశ్రమల్లో వీటిని తాము అనుకున్నన్ని సంవత్సరాలు నిలిపివేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంది. దీన్ని బట్టి భవిష్యత్తులో ఏం జరగబోతుందో సులభంగానే అర్థంచేసుకోవచ్చు.మోడీ ప్రభుత్వం పార్లమెంట్‌లో పాస్ చేసిన లేబర్‌కోడ్లను రద్దు చేయాలని కార్మిక సంఘాలు గత రెండు సంవత్సరాల నుండి డిమాండ్ చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం కార్మిక సంఘాలతో నిర్వహించిన సమావేశాల్లో కార్మిక వ్యతిరేక అంశాలను తొలగించమని కోరినా లెక్క చేయకుండా వాటి అమలు కోసం ముందుకు పోతున్నది. ఆగస్టు 25, 26 తేదీల్లో తిరుపతిలో రాష్ట్రాల కార్మిక మంత్రులు, లేబర్ కమిషనర్లతో మోడీ ప్రభుత్వం లేబర్‌కోడ్ల అమలును వేగవంతం చేసేందుకు సమావేశం నిర్వహిస్తున్నది. ప్రధాని మోడీ ఈ సమావేశాన్ని ప్రారంభిస్తున్నారు. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ (అందరితో ఉంటాం, అందరి అభివృద్ధి కోసం పనిచేస్తాం) అని నినాదం ఇచ్చే మోడీ ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా, కార్పొరేట్ కంపెనీలకు, యజమానులకు అనుకూలంగా తయారైన లేబర్ కోడ్లను అమలు చేయించాలని తహతహ లాడుతోంది. ఈ సమావేశం సందర్భంగా కార్మిక సంఘాలు తమ నిరసనను తెలియజేయాలని నిర్ణయించాయి. నిరసనను ఎప్పటిలాగానే సహించలేని రాష్ట్రంలోని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కార్మిక సంఘాల నాయకులకు, కార్యకర్తలకు పోలీసుల చేత నోటీసులు జారీ చేయించింది. కార్మిక వ్యతిరేక మోడీ ప్రభుత్వ విధానాలను అమలు చేయడంలో వైసీపీ ప్రభుత్వం ముందంజలో ఉంది.సరళీకరణ, ప్రైవేటీకరణ విధానాల్లో భాగంగానే ఇంతకు ముందటి ప్రభుత్వాలు అమలు చేయలేని కార్మిక వ్యతిరేక సంస్కరణలను మోడీ ప్రభుత్వం పట్టుబట్టి అమలు చేస్తున్నది. పెద్ద సంఖ్యలో ఉన్న చట్టాలను కుదించి సంక్షిప్తం చేయడం వలన వాటిని అర్థం చేసుకోవడం మరియు అమలు చేయడం తేలికవుతుందని దుష్ప్రచారం చేస్తున్నది. కార్మిక హక్కులు యథాతథంగా ఉంటాయని, కార్మిక చట్టాలను అంతకు ముందులాగా కాకుండా కార్మికులందరికీ అమలు చేయబోతున్నామని నమ్మబలుకుతోంది.కార్మికులకు వేతనాలు, ఉమ్మడి బేరసారాలు, సమ్మె హక్కులు, పని పరిస్థితులు, సామాజిక భద్రతకు సంబంధించిన సమస్యలు ప్రధానంగా ఉన్నాయి. వీటిని పరిష్కరించకుండా, ఈ హక్కుల అమలును మోడీ ప్రభుత్వం యజమానులకు అనుకూలంగా మరింత జటిలం చేస్తున్నది. 'శ్రమయేవ జయతే' (శ్రమయే జయిస్తుంది) పేరుతో కార్మికులను మోసం చేయాలని సంకల్పించింది. ఈ సందర్భంగా మోడీ ప్రభుత్వం పాస్ చేసిన లేబర్ కోడ్లలో కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న ప్రధాన అంశాలను గుర్తించాలి.కార్మికులకు చేసిన పనికి ఇచ్చే వేతనాలు ప్రధానం. కార్మికుల కనీస వేతనాలు–జాతీయ కనీస వేతనం (నేషనల్ ఫ్లోర్ వేజ్) ఆధారంగా నిర్ణయించబడతాయి. ఈ జాతీయ కనీస వేతనాన్ని 2019లో మోడీ ప్రభుత్వం అతి తక్కువగా రోజుకు రూ.178 నిర్ణయించింది. పైగా ఈ వేతనం కంటే తక్కువగా కనీస వేతనాలు ఉండకూడదని కోడ్‌లో చేర్చింది. మోడీ ప్రభుత్వం వేతనాలకు సంబంధించిన నిబంధనలలో కనీస వేతనం ఎలా నిర్ణయించాలనేది రాష్ట్ర ప్రభుత్వాలకు వదిలేసింది. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కనీస వేతనాల నిర్ణయానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించే జాతీయ కనీస వేతనాన్ని ఆధారంగా తీసుకుంటామని రూల్స్‌లో చేర్చింది. దీనితో రాబోయే రోజుల్లో కార్మికుల వేతనాలు మరింత దిగజారనున్నాయి. అదే సమయంలో కేరళ లోని వామపక్ష ప్రభుత్వం కనీస వేతనాన్ని 15వ భారత కార్మిక మహాసభ సిఫార్సులు, సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా నిర్ణయిస్తామని తమ రాష్ట్ర వేతన కోడ్ రూల్స్‌లో చేర్చింది.వేతనాలు మరింతగా దిగజారిపోతే కార్మికులకు వచ్చే బోనస్‌లు, పి.ఎఫ్ లాంటి బెనిఫిట్లు కూడా తగ్గిపోతాయి. లేబర్ కోడ్లు కార్మికులందరికీ అమలు చేయటానికిగాను వాటి అమలును సార్వత్రికం చేశామని మోడీ ప్రభుత్వం చెప్పింది. కానీ ఆచరణలో కోడ్‌లో బోనస్ అర్హతకు మరియు ఇతర హక్కులను పొందడానికి అదివరకు ఉన్న పరిమితులను యథాతథంగా కొనసాగిస్తున్నది.కార్మికులు తమ వేతనాలను, ఇతర బెనిఫిట్లను సమ్మె హక్కు ద్వారా సాధించుకునే అవకాశం ఉండేది. కానీ సమ్మె చేయడానికి లేబర్‌కోడ్లు అనేక పరిమితులు విధించాయి. నోటీసులివ్వకుండా సమ్మె చేసే హక్కు కోల్పోవడమే కాకుండా లేబర్ అధికారులు సమ్మె నోటీసు ఆధారంగా కన్సిలియేషన్ (మధ్యవర్తిత్వం) సమావేశం నిర్వహించడం మొదలు పెట్టగానే కార్మికులు సమ్మెకు వెళ్లే హక్కును కోల్పోతారు. లేబర్ అధికారులు యజమానులకు అనుకూలంగా కన్సిలియేషన్ సమావేశాలను పదే పదే వాయిదా వేస్తూ వాటిని సజీవంగా ఉంచుతారు.కార్మికుల తొలగింపులు, ఓవర్‌టైమ్, మూసివేతలు మరియు లే–ఆఫ్‌లను పారిశ్రామిక సంబంధాల కోడ్ సులభతరం చేసింది. అంతకు ముందు 100 అంతకంటే ఎక్కువ కార్మికులు కలిగిన యజమానులు మాత్రమే ఈ పనికి ప్రభుత్వం నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలి. కానీ లేబర్‌కోడ్‌లో 100 ను 300 కు పెంచారు. 300 లోపు కార్మికులు ఉండే పరిశ్రమలు, సంస్థలే ఎక్కువ సంఖ్యలో ఉంటాయి. వీటిలో దాదాపు 80 శాతం మందికి పైగా కార్మికులు పనిచేస్తారు. కార్మికుల ఉద్యోగ భద్రతకు ప్రమాదం వచ్చింది. 300 లకే పరిమితం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం నోటిఫికేషన్ ద్వారా కార్మికుల సంఖ్యను ఎంతకైనా పెంచే అధికారాన్ని కోడ్లు ఇచ్చాయి. దీని వలన హైర్ అండ్ ఫైర్ (పనిలో పెట్టుకోవడం, పనిలో నుండి తీసివేయడం) పద్ధతి అమల్లోకి వస్తుంది.పారిశ్రామిక సంబంధాల్లో తీవ్రంగా మార్పులు తెచ్చే విధంగా ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ (నిర్ధారిత కాల ఉద్యోగాలు)ను కోడ్‌లలో ప్రవేశపెట్టారు. పర్మినెంట్ కార్మికులుగా ఉన్నప్పటికీ ప్రస్తుతం తమ హక్కులపై నోరెత్తి మాట్లాడలేని పరిస్థితులు ఉన్నాయి. ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ వలన ఒక సంవత్సరానికో, రెండు సంవత్సరాలకో నియమించబడిన కార్మికులు మాట్లాడలేని పరిస్థితులు మరింత తీవ్రమవుతాయి. యజమానులు తమను మరలా నియమించుకోవాలంటే మాట్లాడకుండా ఉంటే మంచిదని కార్మికులు కూడా భావిస్తారు. తమ పొట్ట కూటి కోసం కార్మికులు పడుతున్న బాధలను మోడీ ప్రభుత్వం ఉపయోగించుకుని ఈ అన్యాయానికి పూనుకుంది.కార్మికుల హక్కుల్లో ముఖ్యమైనవి పని గంటలు, వారాంతపు సెలవులు, పండగ సెలవులు, లీవులు, భద్రత, ఆరోగ్య సౌకర్యాలు ప్రధానమైనవి. ఇప్పటికే ఈ హక్కుల అమలు అరకొరగా వుంది. యూనియన్లు లేనిచోట కార్మికులు వీటిని అమలు చేయించుకోలేక పోతున్నారు. ఇటువంటి సమయంలో లేబర్‌కోడ్‌ల లోని వీటికి సంబంధించిన అన్ని రూల్స్‌ను లేదా కొన్ని నిబంధనలను నిలిపివేసే అధికారం కోడ్‌ల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వచ్చింది.

# విప్లవ పార్టీలకు ప్రక్షాళన అవసరం

పార్టీలు, సంస్థలు, సంఘాలు అంటేనే నిర్ణయాలు. కార్యక్రమాలు. ఒక చట్రం. ఒక ఉద్దేశం. ఒక ఆచరణ. ఒక గమ్యం. ఒక ప్రణాళిక. అన్నిటినీ సమన్వయ పరిచే నిర్మాణం, నియంత్రణ, పర్యవేక్షణల సమిష్టి బృందం అవసరం. పేరులో ఏముంది , ఆచరణ కావాలి కాని.ఇప్పుడు ఈ చర్చ అవసరం అని భావిస్తున్నాను. కారణం, మానవ సమాజం దీర్ఘ ప్రయాణం చేసింది. ఆదిమ సమాజం నుంచి అత్యాధునిక మని చెప్పబడుతున్న నేటివరకు, ప్రతి రోజూ రేపటి వరకు. వేలాది సంవత్సరాలు నత్త నడక నడిచినా, వందల సంవత్సరాల నుంచి వేగం పెంచు కొని, వడి వడిగా అడుగులు వేస్తూ పరుగులు తీస్తూంది అనిపిస్తున్నది. గత కాలమంత అంటే వందల సంవత్సరాల క్రితం వరకు మనిషి స్వీయ ఆచరణ, అనుభవం, నియంత్రణ అనుసరించి ఫలితాలు పొందుతూ మనుగడ సాగిస్తూ జీవన పోరాటం సాగించాడు. సంక్షిప్తంగా చెప్పుకోవాలంటే రాజ్యాల ఆవిష్కరణ ఆధునికమైన తర్వాత మనిషి జీవిత పద్ధతి క్రమబద్ధీకరించబడింది. రాజ్యం పటిష్ట పాలన మొదలు పెట్టగానే ప్రజలు రాజ్య పాలన లోకి వస్తారు. నియంత్రణ మొదలవుతుంది. నియమాలు రూపొందించబడతాయి. ఐచ్చిక జీవితం మృగ్యమవతుంది. రాజ్యం వలయం ఏర్పాటు చేస్తుంది. గీత పరిధిలో జీవితం నియంత్రిచబడుతు%శీ%ది. స్వేచ్ఛకు సంకెళ్ళు పడతాయి. ఆహారం నుంచి బ్రతుకు, హక్కుల వరకు అన్ని రాజ్యం ఇష్ట ప్రకారం ఉంటాయి. వివరణ అవసరం లేకుండా అర్థం చేసుకోవచ్చు. ఇక్కడే సంఘాలు మొసెత్తాయి. మనిషి నిర్బంధిపబడ్డాడు. మనిషి చేసిన ఉత్పత్తి పెట్టుబడిదారుని వశమయ్యింది. ఉత్పత్తిదారుడు, వ్యాపారుడి మధ్య సంఘర్షణ మొదలు. వీరికి పెట్టుబడిదారునికి మధ్య లోతుగా అగాథం. వర్గాలు, వైరుధ్యాలు పెరిగి విప్లవ మోసులు మొలకెత్తాయి. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ఆలోచనల నుంచి తిరుగుబాట్లు విప్లవ రూపు దిద్దుకున్నాయి. పెట్టుబడిదారీ అశాస్త్రీయ ఆలోచన స్థానంలో దోపిడి రహిత సమ సమాజ స్థాపన ఆలోచనతో మార్క్స్, ఏంగెల్స్ ల కృషి తో రచనలు మార్క్సిజంగా, శాస్త్రీయ అర్థ శాస్త్రం రచింపబడినది. "ప్రపంచ కార్మికులారా ఏకం కండి. పోయేదేమిలేదు బానిస సంకెళ్ళు తప్ప" నినాదం ప్రపంచ వ్యాప్తంగా మార్మోగింది. దోపిడినుంచి

### సమాజంలోని అవలక్షణాలు విసర్జించాలి

విముక్తి కోసం పని పరిస్థితులు మెరుగు పరుచుకోనే ఉద్యమాలు పెట్టుబడిదారీ దోపిడి నుంచి విముక్తి పొందటానికి విప్లవ మార్గం పట్టాయి. వీటిని సరైన దారిలో నడపటానికి నిర్మాణాలు ఉనికి లోకి వచ్చాయి. కార్మిక సంఘాల ఏర్పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉద్భవించాయి. ఐరోపా దేశాలలో మేధావుల ఆలోచనలు కొత్త పరిణామం చెందాయి. సాంస్కృతిక చైతన్య స్రవంతి కార్మిక వర్గానికి బాసటగా నిలబడింది. కవులు, కలాకారులు కొత్త దారులు ఆలోచన చేశారు. అన్ని మేధో రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి. పాత బూజు దులిపి కొత్త సాహిత్యం, కలలు అభ్యుదయం, ప్రగతిశీలమైనాయి. కార్మిక వర్గాలు రాజకీయ నిర్మాణాలుగా పరిణామం చెందాయి. కార్ల్ మార్క్స్ కలలు కన్న కార్మిక వర్గ రాజ్యం, మనిషిని మనిషి దోచుకోని సమ సమాజం, అత్యున్నత విలువలు కలిగిన మహోన్నత మానవుడిని ఈ సమాజం సృష్టించుకుంటుందని ఊహించాము. ఆవిధంగా ఐరోపా నుంచి ఆసియా ఖండంలో అడుగు పెట్టిన విప్లవ భావనలు రష్యా విప్లవం విజయవంతం చూచాము. ఆ తర్వాత రష్యాలోనే మొలకలెత్తిన కమ్యూనిస్టు పార్టీ భారత దేశంలో కాలు మోపింది. ఐరోపాలో వికసించిన సాంస్కృతిక వికాసం, రష్యా విప్లవ విజయం భారత దేశంలో రాజకీయ, సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులను తెచ్చింది. పురాణ, ప్రబంధ సాహిత్యం పై ఒక పెద్ద బండరాయి వేసింది. మొత్తం వ్యవస్థ మార్పుకు మేధావులు, కవులు, కళాకారులు, సాంస్కృతిక సైన్యంగా మారారు. ఉన్నత చదువులు చదుకున్న మేధావులు కమ్యూనిస్టు పార్టీని స్థాపించారు. సోవియట్ రష్యా విప్లవం విజయవంతంతో భారత దేశంలో కర్షక, కార్మికుల, యువజన, విద్యార్థి సంఘాలు ఉద్భవించి వెల్లివిరిశాయి . మనలను గురించి మాట్లాడుకోవాలి. కార్మిక వర్గ రాజ్యం, సమ సమాజం, దోపిడి రహిత మానవుడిని ఆవిష్కరించాలి. ఉన్నత విలువలు పరిఢవిల్లాలి. అందుకు పార్టీల నాయకులు ఆ ఉన్నత విలువలు ఏమిటో ప్రజలకు వివరించాలి, తాము ఆ విధంగా ప్రవర్తించాలి. అందుకే పార్టీ, నిర్మాణం, ప్రణాళిక, నియమాలు, పర్యవేక్షణ, మొత్తంగా కమ్యూనిస్టు పార్టి. ఈ నిర్మాణం ఎందుకు? ఇక్కడ మాట్లాడుకోవడం అవసరం. ఏ కార్యక్రమం అయినా విజయవంతం కావాలంటే ఒక నిర్మాణం అవసరం. ఆ నిర్మాణంకు ఒక మార్గం అవసరం. ఆ మార్గంలో ప్రయాణం చేయటానికి ఒక నియమం అవసరం. ఈ అన్నిటికీ రూపమే కమ్యూనిస్టు పార్టీ. కమ్యూనిస్టు పార్టీ సభ్యులుగా పార్టీ ప్రణాళిక, పంథా, నియమాలు ఒప్పుకున్న ప్రతి ఒక్కరూ అర్హులు. కమ్యూనిస్టు అంతర్జాతీయ అనుభవాలు ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందినవే. ఏ దేశంలో విప్లవాలు విజయవంతం కావాలన్నా ముఖ్యంగా ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి. బాధిత ప్రజలు, కార్మికులు వారి వారి విముక్తి కి వారే పోరాడాలి. అందుకు కమ్యూనిస్టు పార్టీ ఎప్పటికప్పుడు మార్గం చూపించేదే. కమ్యూనిస్టు ప్రణాళిక ఆ మార్గానికి అవసరం అయిన సంక్షిప్త రూపం తయారు చేసింది. ఇక కార్యాచరణ ముఖ్యం. రష్యా లో లెనిన్ నాయకత్వంలో, చైనాలో మావో తదితరులు ఆ విప్లవ గమ్యానికి చేర్చారు. రష్యా విప్లవం, చైనా విప్లవ చరిత్ర మనకు అపార సంపద. ప్రజల త్యాగాలు ప్రపంచ చరిత్రలో మిగతా యుద్ధాల త్యాగాలకు భిన్నం. యుద్ధాలు రాజుల రాజ్య కాంక్ష. విప్లవాలు ప్రజలు తమ విముక్తి కోసం చేసిన మహోన్నత పోరాటాలు. ఈ రెండు సందర్భాల్లో కోట్లాది సామాన్య ప్రజలు రాజ్యాల రాజ్య కాంక్షకు, తమ విముక్తి కోసం చేసిన మహోన్నత పోరాటాల్లో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడారు. మహా రక్త పాతం జరిగింది. అయితే ప్రజా విప్లవాల్లో ప్రాణాలు అర్పించిన ప్రజల ఆకాంక్షలకు అచిరకాలంలోనే మన కల్లెదుటనే ద్రోహం జరిగింది. మాటేసిన ప్రపంచ పెట్టుబడిదారీ వర్గం రష్యా, చైనాల్లో కమ్యూనిస్టు పార్టీల పేరుతోనే అధికారం లో దూరి సోషలిస్టు వ్యవస్థలుగా అభివృద్ధి చెందకుండానే పతనం చేశాయి. ఈ మాటేసే ప్రమాదాన్ని రెండు దేశాల నాయకత్వాలు పసిగట్టకపోలేదు. హెచ్చరించారు కూడా. పెట్టుబడిదారీ వర్గం వేల ఏనుగుల బలాన్ని మోహరించి తమ పూర్వ స్థితిని తిరిగి సాధించుకుంటారనేది రెండు దేశాల విప్లవ నాయకులు హెచ్చరించినది రుజువయింది. ఈ పరిణామాలనుంచి మనం నేర్చుకోవాల్సిన విషయం మిక్కిలి లోతైన అంశంగా ఉంటుది. కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం ఏర్పాటు, నిర్మాణం లో లొసుగులు, లోపాలు ఎప్పుడూ సరిచేయబడుతూ ఉండటం అవసరం. ముఖ్యంగా పార్టీల్లో కార్మిక వర్గేతర నియమాలు, నిజాయితీ రహిత లక్షణాలను ఎప్పుడూ పసిగట్టాలి. కలుపు మొక్కలను పీకి వేయాలి. అప్రజాస్వామిక, బూరాక్రటిక్ , ఆరిస్టోక్రాటిక్ పద్ధతులకు వ్యతిరేకంగా నిరంతరం అలుపెరగని పోరాటం చేయాలి. ప్రజా వ్యతిరేక, వ్యకిగత అవలక్షణాలను ఐచ్చికంగా విడనాడాలి. కార్మిక వర్గ రాజ్యం కోసం ఆరిస్టోక్రాటిక్ జీవితాన్ని త్యజించాలి. కమ్యూనిస్టు పార్టీ నిర్మాణ ప్రారంభం లో వందలాది మేధావులు ఆరిస్టోక్రాటిక్ కుటుంబాలనుచి వచ్చినా, వారు పార్టీ కోసం, ప్రజల కోసం తమతమ ఆస్తులను త్యాగం చేశారు. తమతమ జీవితాలను కార్మిక వర్గానికి దగ్గరగా మసలుకోవటానికి ఆరిస్టోక్రసీ జీవన విధానాలు త్యజించి ప్రజల ఉద్యమాలకు నాయకత్వం వహించారు. భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాలు మొదటి తరం చేసిన త్యాగాలు క్రమంగా కనుమరుగు అయ్యాయి. అక్కడక్కడా కంటికి కనిపించే అతి తక్కువ నాయకులు, రెండు, మూడవ తరగతి నాయకులు ఇప్పటికీ తమ తమ ప్రత్యేక ఉనికి కోసం కార్మిక వర్గ జీవితం గడుపుతున్నారు. కార్మిక వర్గం నుంచి వచ్చిన కొద్ది మంది నాయకులు కార్మిక వర్గేతర జీవితాన్ని, కొత్త ఫ్యూడల్, కొత్త కార్పోరేట్ జీవన విధానాలు అలవాటు చేసుకున్నారు. చైనాలో సాంస్కృతిక విప్లవ అవసరం మావో గట్టిగానే చెప్పారు. భారత దేశంలో విప్లవం ఒక కొలిక్కి రాలేదు. కమ్యూనిస్టు పార్టీ శతవార్షిక ఉత్సవాలు మిగిలాయి. ఎన్ని ఉత్సవాలు జరిపినా, అమరుల స్మారక సభలు జరిపినా, పార్టీ లోపల అంతర్గత ప్రజాస్వామిక విమర్శ, ఆత్మ విమర్శ మథనం జరుపవలసిన అవసరం రోజురోజుకూ మరింత అవసరాన్ని ఎత్తి చూపటం నేటి తక్షణావసరం. స్వేచ్ఛగా మాట్లాడండి. స్వేచ్ఛ గా చర్చించండి. స్వేచ్ఛ గా విమర్శించండి. విమర్శ, ఆత్మ విమర్శ లేని చోట పార్టీ నసిస్తుంది. కారకర్తలు మహోన్నత విప్లవ ఆశయం కోసం ఈ పద్ధతులకు ఊపిరిలూదాలి. అంత:ఘర్షణ, ఐక్యంగా ఉండాలని అందరూ కోరుకుంటూ ప్రథమం గా నిర్మాణాలను సరిచేసుకోగలగాలి. పార్టీ ప్రజలను నడిపించేదిగా ఉండాలి. ప్రజలందరి పార్టీగా మారి బోల్షవిక్ స్పిరిట్ కోల్పోరాదు.

# ప్రమాదకర వాదం 'సర్ తన్ సే జుదా'

మహమ్మద్ ప్రవక్తపై రాజాసింగ్ చేసిన వివాదాస్పద వీడియోతో మహానగరం ఉలిక్కి పడింది. అతనిపై కేసు పెట్టాలంటూ ముస్లిములు భారీ ఎత్తున పోలీసుస్టేషన్‌లకు చేరుకొని నిరసనలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ రాజాసింగ్‌ని సస్పెండ్ చేసి, నోటిసులు జారీ చేసింది. ఇంతలో కొంతమంది అతివాద ముస్లిములు 'గుస్తాకే రసూల్ కా ఎక్ హి సాజా.. సర్ తన్ సే జుదా' (ప్రవక్త అవమానానికి ఒకటే శిక్ష... –తల మొండెం వేరు చేయడం) అంటూ పాతబస్తీలో హింసాత్మక నిరసనలకు దిగినట్టు, ఎమ్ఐఎమ్ కార్పొరేటర్ ఒకరు 'సర్ తన్ సే జుదా' నినాదాలతో తోటివారిని రెచ్చగొట్టినట్లు మీడియాలో ప్రసారమైంది.గతంలో నుపూర్ శర్మ ప్రవక్తపై ఇటువంటి వ్యాఖ్యలు చేసినప్పుడు కూడా కొంతమంది అతివాద ముస్లిం నాయకులు ఆమె తలమీద కోటి రూపాయల నజరానా ప్రకటిస్తూ ఫత్వా జారి చేశారు. పలు రాష్ట్రాల్లో నుపూర్ శర్మ దిష్టి బొమ్మను దగ్ధం చేస్తూ పలు చోట్ల 'సర్ తన్ సే జుదా' నినాదాలు చేశారు. పర్యవసానంగా రాజస్థాన్‌లో కన్నయ్య లాల్, ఆ తర్వాత మహారాష్ట్రలో ఉమేష్ కొల్హే హత్యలు యావత్ దేశాన్ని ఉలిక్కిపడేలా చేసాయి. నూపుర్ శర్మ మీద ఉన్న ఫత్వా వల్ల ఆమెను ఇంకా ప్రమాదం వెంటాడుతూనే ఉంది. కొద్ది రోజుల క్రితమే నూపుర్ శర్మను హతమార్చేందుకు భారత్ బయల్దేరబోయిన ఒక ఐసిస్ ఉగ్రవాదిని రష్యాలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఇదే 'సర్ తన్ సే జుదా' వాదం ప్రఖ్యాత బుకర్ ప్రైస్ రచయిత సల్మాన్ రిష్డి మీద దాడికి కారణం అయింది. 'ది సతానిక్ వెర్సెస్'ను వ్యతిరేకిస్తూ 1989లో అయతుల్లా ఖొమిని అతని తలపై ఫత్వా జారీ చేస్తే, 30 ఏళ్ళ తర్వాత హాది మతర్ అనే షియా ముస్లిం అతివాది న్యూ యార్క్ నగరంలో దానిని అమలు చేసాడు. సల్మాన్ రిష్డి ఇప్పుడు తన ప్రాణాలతో పోరాటం చేస్తున్నాడు.ఈ 'సర్ తన్ సే జుదా' వాదాన్ని పాకిస్తాన్లోని తెహ్రీక్ ఇ– లబైక్ అనే ఒక ఉగ్రవాద సంస్థ ముహమ్మద్ ప్రవక్తను అవమానించిన వాళ్లపై కఠినంగా అమలు చేస్తుంది. దీన్ని అమలు చేస్తూ ఆత్మాహుతి దాడి చేసుకుని ప్రాణాలను విడిచిన ముస్లిం యువకులను 'ఘాజీ' (ముస్లిం యోధులు)లుగా భావించి వాళ్లకు దర్గాలు నిర్మిస్తారు. 2011లో పాకిస్తాన్ పంజాబ్ ప్రావిన్స్ గవర్నర్ సల్మాన్ తసీర్ అక్కడి దైవ దూషణ చట్టాలను వ్యతిరేకించినందుకు అతని భద్రతా అధికారే అతన్ని చంపేయడం యావత్ దేశాన్ని విస్మయానికి గురి చేసింది. గత నెలలో ఇదే ఉగ్రవాద సంస్థ నుండి నుపూర్ శర్మను హతమార్చడానికి పాకిస్తాన్ నుండి వచ్చిన రిజ్వాన్ అష్రఫ్ అనే ఉగ్రవాదిని రాజస్థాన్‌లో అదుపులోకి తీసుకున్నారు.ఇలాంటి ప్రమాదకరమైన 'సర్ తన్ సే జుదా' వాదం ఇప్పుడు భారత్‌లో వేగంగా విస్తరించడం,




పోలీసులు చూసి చూడనట్టు ఉండిపోవడం మరిన్ని హింసాత్మక ఘటనలకు, హత్యలకు దారి తీయవచ్చు. భారతదేశం రాజ్యాంగ బద్ధ పాలనను అమలు చేసే ప్రజాస్వామ్య దేశం. ఇక్కడ రాజ్యాంగం చెప్పిందే పరమోన్నతం. ఎటువంటి మతపరమైన శిక్షా స్మృతులకు తావు లేదు, ఉండకూడదు. ఇటువంటి ప్రజాస్వామ్య దేశంలో చట్టాలను అనుసరించి శిక్షలు పడాలి కానీ, మతపరమైన శిక్షాస్మృతిని అమలు చేయాలంటూ హింసకు పాల్పడడం అరాచకానికి దారి తీస్తుంది.ముస్లిముల మనోభావాలను దెబ్బ తీసే విధంగా రాజా సింగ్ వీడియో రిలీజ్ చేయడం ఎంత తప్పో, కొంతమంది హిందువుల మనోభావాలు దెబ్బ తినేలా 1200 మంది పోలీసుల బందోబస్తుతో హైదరాబాద్‌లో మునావర్ ఫరూకి కామెడీ షో నిర్వహణకు అనుమతించడం కూడా అంతే తప్పు. సదరు కమెడియన్ షోలు హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్నాయని గతంలో కర్ణాటక ప్రభుత్వం కూడా అతని షోలను రద్దు చేసింది. మరి అటువంటి కామెడీ షోలు ఎవరిని ఉద్ధరించడానికి హైదరాబాద్‌లో అనుమతించారు? ఇప్పటికైనా తెలంగాణ పోలీసులు నిష్పాక్షికంగా వ్యవహరించి 'సర్ తన్ సే జుదా' నినాదాలు చేసిన మతఛాందసులను అదుపులోకి తీసుకోవాలి. మేధావులు కూడా ఈ వాదాన్ని తీవ్రస్థాయిలో ఖండించాలి. దానిని మొగ్గలోనే చిదిమేసి, భారతదేశం కేవలం రాజ్యాంగానికి లోబడి మాత్రమే పని చేస్తుందన్న ఒక గట్టి సందేశాన్ని అంతర్జాతీయ సమాజానికి ఇవ్వాలి.

# సేవకు ప్రతిరూపమైన సెయింట్ మదర్ థెరిస్సాను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

## పల్నాడు జిల్లా "కలెక్టర్ లోతేటి శివశంకర్ "



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్టు 26.(ప్రజాపాలన ప్రతినిధి ): సేవకు ప్రతిరూపం సెయింట్ మదర్ థెరిస్సా అని పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ అన్నారు. శుక్రవారం స్థానిక నరసరావుపేటలోని పల్నాడు రోడ్ లో గల సెయింట్ మదర్ థెరిస్సా విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సెయింట్ మదర్ థెరిస్సా 112వ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ . సెయింట్ మదర్ థెరిస్సా విగ్రహానికి పూల గజమాలను వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మదర్ థెరిస్సా మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ లో డా.నాగోతు ప్రకాశరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించి రోగులకు ఉచితంగా మందులను అందజేశారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెయింట్ మదర్ థెరిస్సా 112వ జయంతి ఉత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సెయింట్ మదర్ థెరిస్సా విగ్రహ నిర్వాహకులు సెయింట్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వంకాయలపాటి రవి,తెలుగు సేవా సమితి అధ్యక్షులు డా.గోదా రమేష్ కుమార్ మరియు సెయింట్ మదర్ థెరిస్సా విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు మిట్టపల్లి రమేష్,గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్,డా.నాగోతు ప్రకాశరావు, డా. సింగరాజు సాయికృష్ణ,రాయల శ్రీనివాసరావు, పాదర్తి ప్రసాద్,భాగవతుల లక్ష్మీ నారాయణ(దుర్గా బాబు) ఆధ్వర్యంలో సెయింట్ మదర్ థెరిస్సా 112వ జయంతి కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని సెయింట్ మదర్ థెరిస్సా యుగోస్లోవియా దేశం నుండి కలకత్తాకు విచ్చేసి కుష్ఠ రోగులకు,అనాథలకు,వివిధ వ్యాధిగ్రస్తులకు సేవలందించారని ఆమె ప్రజలకు అందించిన విశిష్ఠ సేవలను గుర్తించి భారతదేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న ను ప్రభుత్వం అందించిందని సెయింట్ మదర్ థెరిస్సా ప్రజలకు అందించిన సేవలను కొనియాడుతూ నోబుల్ శాంతి బహుమతిని అందజేశారని సెయింట్ మదర్ థెరిస్సా జయంతి ఉత్సవాలను 24వ తేదీ నుండి ఈనెల 27 వరకు వృద్ధాశ్రమంలోని వయోవృద్దులకు అన్నదాన కార్యక్రమం,ఏరియా ప్రభుత్వాసువత్రిలో రోగులకు వండ్లు పంపిణీ,మదర్ థెరిస్సా హాస్పటల్ లో ఉచిత వైద్య పరీక్షలతో పాటు అవసరమైన రోగులకు ఉచితంగా మందులను కూడా అందజేయడం,మదర్ థెరిస్సా గారి చరిత్రపై విద్యార్థిని లకు క్విజ్,వ్యాసరచన,డిబేట్ లలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం వంటి పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న మదర్ థెరిస్సా విగ్రహ నిర్మాణ కమిటీకి ప్రత్యేక అభినందనలు తెలువుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డా.నాగోతు ప్రకాశరావు,రాయల శ్రీనివాసరావు, భాగవతుల లక్ష్మీ నారాయణ(దుర్గా బాబు),పాదర్తి చలమయ్య,రాజారెడ్డి మాష్టార్,వాగ్దేవి విద్యాసంస్థల విద్యార్థినిలు పాల్గొని గులాబీలతో సెయింట్ మదర్ థెరిస్సా కి ఘన నివాళులర్పించారు.

## రెవెన్యూ రాష్ట్ర చైర్మన్ వి ఎస్ దివాకర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను మర్యాదగా గ్రామసర్వేర్లు



అమలాపురం( ప్రజా పాలన) :ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ జాయింట్ యాక్షన్ కమిటీ, రాష్ట్ర చైర్మన్ వి ఎస్ దివాకర్ ఆధ్వర్యంలో, గ్రామ సర్వేర్లు సంఘ అధ్యక్షులు డి సాయిబాబు, సంఘ నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లాని, శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, ఈ సందర్భంగా సర్వేయర్లకు సంబంధించి అన్ని సమస్యలు పరిష్కరించుటకు, జిల్లా కలెక్టర్ హిమాన్సుశుక్లా సానుకూలంగా స్పందించారన్నారు, ఈ సమావేశంలో ఏపీ ఆర్ఎస్ ఏ జిల్లా అధ్యక్షుడు డి శ్రీనివాస్, ఏపీ జి ఈ ఏ అధ్యక్షుడు అశోక్ ప్రసాద్, వీఆర్వో సంఘ నాయకులు కదలి బాలాజీ, శివ, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో త్వరిగతిన గృహాలు నిర్మించాలి



బాపట్ల జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: ప్రభుత్వం జగనన్న కాలనీలలో ప్రజలకు ఇచ్చిన నివేశ స్థలాలలో త్వరితగతిన గృహాలు నిర్మించి పూర్తి చేయాలని తహశీల్దార్ కవిత అన్నారు. త్వరలోనే జగనన్న కాలనీలలో మౌలిక సదుపాయాలు ప్రభుత్వం ద్వారా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే సచివాలయ ఉద్యోగులకు గృహ నిర్మాణాలపై పలు ఆదేశాలు చేసినట్లు వివరించారు. గృహాలు నిర్మిస్తున్న లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా నగదు వారి ఖాతాలలో జమ అవుతుందని త్వరితగతిన గృహాలు పూర్తి చేసే విధంగా హౌసింగ్ ,మెప్మా,డిఆర్డిఏ పురపాలకతో పాటు, వివిధ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు. గృహాలు నిర్మించని వారి వివరాలు ఎప్పటికప్పుడు అధికారులకు తెలియజేయాలని సిబ్బందికి సూచనలు తెలిపారు.

## మాజీ సైనికుల అసోసియేషన్ కి ఆర్థిక సాయం



బాపట్ల జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: బాపట్ల బులియన్ మర్చంట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బొమ్మి సెట్టి హరనాథ్ మురళి గారు దేశ సరిహద్దుల్లో ప్రహారా కాస్తు దేశ రక్షణ కోసం వీరోచితంగా పోరాడి వచ్చిన మాజీ సైనికులను గౌరవిస్తూ, సైనికుల సేవలను కొనియాడుతూ బాపట్ల నియోజకవర్గ మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు నీ మరియు వారి మాజీ సైనిక బృందాన్ని ఇంటికి ఆహ్వానించి ఆతిథ్యం ఇచ్చి మాజీ సైనికుల మరియు వార్ విడోస్ యొక్క అవసరాల నిమిత్తం మాజీ సైనికుల అసోసియేషన్ కి రూ " 10116/- (పది వేల నూట పదహారు రూపాయలు) విరాళాన్ని అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు కి అందజేశారు. తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ తమ మాజీ సైనిక సంక్షేమ సంఘానికి విరాళం అందజేసిన బొమ్మి సెట్టి హరనాథ్ మురళి గారి దంపతులకు ధన్యవాదాలు తెలియజేశారు అదేవిధంగా దేశ రక్షణలో తమ శరీరంలో నీ భాగలనే కాకుండా ప్రాణాలను సైతం అర్పించే సైనికులను గౌరవించు కోవటం లో బాపట్ల బులియన్ మర్చంట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శ్రీ బొమ్మి సెట్టి హరనాథ్ మురళి గారి దంపతులను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలి అని తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ మాజీ సైనికులు సుంకర శేషగిరి రావు, జెట్టి జోసెఫ్,

## మహాలక్ష్మీ అమ్మవారికి ఘనంగా కుంకుమ పూజలు



కంచికచర్ల, ఆగస్టు 26 ప్రజాపాలన ప్రతినిధి: శ్రావణ మాసం ఆఖరి శుక్రవారం పురస్కరించుకొని గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంకు భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి అమ్మ వారిని వివిధ రకాల గాజులతో సర్వాంగసుందరంగా, శోభాయమానంగా అలంకరించారు. అమ్మవారికి వి విధ సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు జరిగాయి. సు వాసిని స్త్రీలు అమ్మవారికి కుంకుమ పూజలునిర్వహించారు. అలయ ప్రధాన అర్చకులు కాకాని హనుమం త్ శుమన్ శర్మ, కాకాని పవన్ కుమార్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక నీరాజనం మంత్రపుష్పం పూజ లు జరిగాయి. ఈ సందర్భంగా లలితా సహస్రనామ పారాయణ కార్యక్రమం ఘనంగా జరిగింది. భక్తులు ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొని తరించారు. అదేవిధంగా మం డలంలోని గొట్టుముక్కల గ్రామంలో వేంచేసియున్న శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారికి గాజుల అలంకరణ చేసి ప్ర త్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ పూజారి మ ల్లెం రంగనాథ్ శర్మ తెలిపారు. కంచికచర్ల పరిసర గ్రా మాల్లో సైతం శ్రావణ శుక్రవారం సందర్భంగా మహాల క్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## తెలంగాణ అసెంబ్లీ నుంచి రాజా సింగ్ ను భర్తరఫ్ చేయాలి

### ఎంఐఎం మరియు ముస్లిం సంఘాల డిమాండ్



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్టు 26 (ప్రజా పాలన ప్రతినిధి.): తెలంగాణ అసెంబ్లీ నుంచి రాజాసింగ్ ను భర్తరఫ్ చేయాలని ఎంఐఎం పార్టీ ముస్లిం సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా ఎంఐఎం పార్టీ నాయకులు మస్తాన్ వలి మాట్లాడుతూ, తెలంగాణ ఎమ్మెల్యే రాజాసింగ్, మహమ్మద్ ప్రవక్త పై చేసిన అనిచ్చితి వ్యాఖ్యలకు నిరసన గా నరసరావుపేట మార్కెట్ సెంటర్ లో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాజాసింగ్ ను తెలంగాణ అసంబ్లీ నుంచి భర్తరాఫ్ చేయాలనీ, డిమాండ్ చేశారు అలాగే భారత ఎన్నికల కమిషనర్ రాజాసింగ్ ఏ ఎన్నికలలో కూడా ఇంకపై పోటీ చేయకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు, రాజాసింగ్ లాంటి వారు ఎంతమంది రెచ్చగొట్టిన మా మతల మధ్య గొడవలు తేవాలని చేసే ప్రయత్నం విఫలం కావటం తప్ప మీరు చేసేది ఏమి లేదని తెలిపారు,, మతాల మధ్య గొడవలు పెట్టే విధానం ప్రజలు గమనిస్తున్నారు అని మీ ఆటలు ఇంకా సాగవు అని తెలిపారు,, రాజాసింగ్ లాంటి వాడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఇలాంటి వ్యాఖ్యలు ఎవరైనా ఏ మతం పైన చేసిన వారిపై కఠినమైన శిక్షలు అమలు చేస్తేనే ఇలాంటి వారికీ బుద్ధి వస్తుంది అని తెలిపారు గతం లో నుపోర్ శర్మ పై ఖఠినమైన శిక్ష విధించినట్లయితే ఇప్పుడు రాజాసింగ్ లాంటి ఎధవలు మాట్లాడేవారు కాదు కాబట్టి ఇప్పుడు అయినా రాజాసింగ్ లాంటి వాడిపై కఠినంగా శిక్షించాలని ఇలాంటి సంఘటనలు పూర్ణాన్వతం కాకుండా చూడాలని కేంద్ర, ప్రభుత్వని కోరారు ఈ కార్యక్రమం లో ఎంఐఎం పార్టీ, ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ వలి, తిరుమల మిరసా, జిలాని సుభాని ఖాసీంపిరా అమరావతి రజక ఐక్యవేదిక నాయకులు ఉదయగిరి వెంకటస్వామి నడికోట సత్యం కోటేశ్వరరావు, ఆంజనేయులు బాషా కరీం అబ్దుల్ కరీం, మౌలాలి, బుజ్జి, గుర,, ఇమామ్ సా,, బాజీ, జక్రియా, గోర సుభాని తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే టీడీపీ శ్రేణుల పై జగన్ రెడ్డి దాడులు

### నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు



నరసరావుపేట. ఆగస్టు 26 (ప్రజా పాలన ప్రతినిధి.): టీడీపీ అధినేత,ప్రధాన ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గం కుప్పంలో పర్యటన సందర్భంగా వైసీపీ శ్రేణులు అడుగడుగునా అడ్డుకోవడంతో పాటు టీడీపీ శ్రేణులపై రక్తం వచ్చేలా పోలీసులు లాఠీ ఛార్జ్ చేయడం, అన్నా క్యాంటీన్ ని ధ్వంసం చెయ్యడం లాంటి ఘటనల పై నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రొంపిచర్ల మండలం కొనకంచివారిపాలెం గ్రామంలో టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు కుప్పం పర్యటనకు తొలిరేజే ఆటంకాలు సృష్టించిన వైసీపీ..రెండో రోజు మరింత అలజడికి యత్నిస్తోందని పోలీసులకి తెలిసిన కట్టడి చేయకపోవడం అనేది ముమ్మాటికీ పోలీసు వ్యవస్థ వైఫల్యం అని అన్నారు. ముందే ఖరారైన చంద్రబాబు పర్యటన కార్యక్రమాలను వైసీపీ మూకలు అడ్డుకునేందుకు పోలీసులు ఎలా అనుమతి ఇచ్చారో తెలపాలి? పోలీసులు పనిచేస్తుంది ప్రజల కోసమా లేక వైసీపీ నాయకుల కోసమా? అని ప్రశ్నించారు. ఓటమి భయంతోనే, సర్వేలు అన్ని ప్రతికూలంగా రావడంతోనే టీడీపీ శ్రేణులపై జగన్ రెడ్డి దాడులు చేయిస్తున్నారని, ముందస్తు వ్యూహంలో భాగంగానే జగన్ రెడ్డి ఆదేశానుసారం చంద్రబాబుపై వైసీపీ మూకలు దాడికి ప్రయత్నించారని డా.చదలవాడ ఆరోపించారు. 14 సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా,జడ్ ప్లస్ సెక్యురిటి కలిగిన, ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబుకు సొంత నియోజకవర్గంలోనే రక్షణ లేకపోతే రాష్ట్రంలో సామాన్యుల భద్రత పరిస్థితి ఏమిటని ఆందోళన వ్యక్తం చేశారు. గత మూడున్నర ఏళ్లలో టీడీపీ శ్రేణులపై పడ్డా ప్రతి దెబ్బకి అధికారులు, వైసీపీ తగిన మూల్యం చెలించుకునే రోజు దగ్గరలోనే ఉందని డా.చదలవాడ హెచ్చరించారు. కుప్పం బస్టాండ్ సమీపంలో అన్నా క్యాంటీన్ను చంద్రబాబు చేతులమీదుగా ప్రారంభం చేయాలిసి ఉండగా,అక్కడే ఉన్న వైసీపీ మూకలు ఫ్లెక్సీలను ధ్వంసం చేయడంతో పాటుగా బ్యానర్లు అన్నీ చించివేయడం పై డా.చదలవాడ అరవింద బాబు తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు గోనుగుంట్ల కోటేశ్వరరావు,మనుకొండ శివప్రసాద్ మరియు గ్రామ టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీ అనూరాధ ని మర్యాద పూర్వకంగా కలిసిన సర్పంచ్



అమలాపురం( ప్రజా పాలన) :డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడిలంక గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన శ్రీ లక్ష్మీపతిరాజు శుక్రవారం మొగల్లమూరులో అమలాపురం పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ ని,మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందిఈ సందర్భంగా ఎంపీ చింతా అనూరాధ లక్ష్మీపతిరాజు కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాపుసంఘం ఆధ్వర్యంలో కొవ్వలి జన్మదిన వేడుకలు




నరసాపురం, ఆగస్టు 26 (ప్రజాపాలన ప్రతినిధి) :నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలను పట్టణ కాపు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తెలగా కళ్యాణ మండపంలో వేడుకగా నిర్వహించారు. ఈ జన్మదినం వేడుకలలో రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు, కాపు వనితా క్లబ్ రీజనల్ చైర్ పర్సన్ డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని కేకు కట్ చేసి కొవ్వలి రామ్మోహన్ నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ కొవ్వలి ఫౌండేషన్ స్థాపించి రామ్మోహన్ నాయుడు సమాజానికి, నియోజకవర్గంలోని పేద ప్రజలకు అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘ సభ్యులు కోటిపల్లి బ్రహ్మానందం, పిండి ఆదినారాయణ, ఇనుకొండ నానాజీ, దేవీ నరసింహమూర్తి, కారిచర్ల వెంకటేశ్వరరావు, చింతా బాబ్జి, గునిశెట్టి సత్యనారాయణ, కంచర్ల నాగేశ్వరరావు, దేవరపు సుబ్బారావు, వనిత క్లబ్ జాయింట్ సెక్రటరీ బండి స్వర్ణలత, ట్రెజరర్ రంగినీడి భరణి, కంబాల వెంకటలక్ష్మి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి సేవలు అందించడంలోనే నిజమైన తృప్తి




అంబాజీపేట( ప్రజాపాలన) :సమాజ సేవకుడు అంబాజీపేట మండలానికి చెందిన నాగబత్తుల సాహెబ్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగ బత్తుల వెంకట సుబ్బారావు చేస్తున్న సేవలు అభినందనీయం అని పలువురు అన్నారు. విజయవాడ గాంధీ నగర్ లో హొటల్ ఐలాపురం లో మదర్ తెరిసా జయంతిని పురస్కరించుకుని శుక్రవారం సుబ్బారావుకి మదర్ తెరిసా ఎక్సలెంట్ 2022 అవార్డుని అందుకున్నట్లుగా సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా సుబ్బారావు చేస్తున్న సేవలు అభినందనీయమని పలువురు అన్నారు . ఈసందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూప్రజల కష్టాలను తమ కష్టాలు గా భావించి సేవలు అందించడంలోనే నిజమైన తృప్తి ఉంటుందని సుబ్బారావు అన్నారు. ఫిలాంత్రోపిక్ సొసైటీ ఆధ్వర్యంలో మదర్ తెరిసా 112వ జయంతి వేడుకలను హొటల్ ఐలాపురం లోని కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించారు. విభిన్న రంగాల్లోని ప్రతిభావంతులైన , సామాజిక సేవలు అందించిన సామాజిక వేత్తలకు మదర్ తెరిసా జాతీయ ప్రతిభా పురస్కారాలను అందించారు. ఈ సందర్భంగా మహ్మద్ రుహుల్లా మాట్లాడుతూ పేదరికం దేశాన్ని పట్టిపీడిస్తున్న ప్రస్తుత తరుణంలో నిస్వార్థంగా సామాజిక సేవలు అందిస్తున్న మానవతామూర్తులకు ఈ పురస్కారాలనివ్వడం అభినందనీయమన్నారు. ది అమెరికన్ యూనివర్సిటీ సౌత్ ఇండియన్ చాప్టర్ పీస్ అంబాసిడర్ డాక్టర్ అద్దంకి రాజా యోనా మాట్లాడుతూ కుష్టు రోగులు, వృద్దులు, అనాథలు, మహిళలకు సేవలు చేయడం చిన్నవిషయం కాదన్నారు. సామాజిక ఉద్యమ నేత, డ్రీమ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు మేదర సురేష్ మాట్లాడుతూ ఇతరులకు స్ఫూర్తిగా ఉంటుదనే ఉద్ధేశ్యం తోనే ఈ పురస్కారాలను ఇస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం మండలి సభ్యుని చేతులు మీదుగా జ్ఞాపిక, మెడల్, ప్రసంసాపత్రాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు, పురస్కారాలను అందుకున్నారు. పుడమి సాహితీ వేదిక అధ్యక్షుడు డాక్టర్ చిలుముల బాల్ రెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆకుమర్తి చిన్న, నెహ్రూ యువ కేంద్రం కోర్డినేటర్ వినోద్ కుమార్, ఈదా శామ్యూల్ రెడ్డి, షేక్ రసూల్, డాక్టర్ జల్లి విక్టర్ కుమార్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలకు చెందిన వివిధ సామాజిక సేవకులు పాల్గొన్నారు.

# గోడిలంకలో అంబేద్కర్ అందరివాడు పుస్తకావిష్కరణ




అల్లవరం( ప్రజా పాలన) :భారతదేశానికి దిశా దశ నిర్దేశం చేసి నవభారత నిర్మాణానికి శక్తి వంచన లేకుండా అహోరాత్రులు శ్రమించి ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు అని ఆయనను దేశంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు పిలుపునిచ్చారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడిలంక పంచాయతీ కార్యాలయం లో దళిత యువ నాయకులు శెట్టిబత్తుల తులసీరావు ఆధ్వర్యంలో ప్రముఖ కవి గంటా మనోహరం రచించిన "డాక్టర్ అంబేద్కర్ ఎవరు ఆయన ఏం చేశారు అనే పుస్తకం గ్రామంలో వివిధ సామాజిక వర్గాల పెద్దలు మరియు నాయకుల సమక్షంలో ఆవిష్కరణ చేశారు అనంతరం తులసిరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో తిరుపతిరావు మాట్లాడుతూ ప్రపంచ దేశాలన్నీ డాక్టర్ అంబేద్కర్ గారిని విజ్ఞాన ఘని గా గౌరవించి కీర్తిస్తుంటే మనదేశంలో పాలకులు, రాజకీయ పార్టీలు తమ రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం అంబేద్కర్ ని,ఒక కులానికి, ఒక వర్గానికి చెందిన వ్యక్తిగా ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు డాక్టర్ అంబేద్కర్ ఒక కులానికి ఒక మతానికి రాజ్యాంగం రచించలేదని దేశంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు స్వేచ్ఛగా జీవించాలని ఆశించారని వందల సంవత్సరాలుగా సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడి కుల వివక్షత ఎదుర్కొంటున్న దళితులు బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాంగం లో హక్కులు కల్పించారని తెలిపారు వార్డు మెంబర్ నుండి రాష్ట్రపతి వరకు అణగారిన వర్గాల తో సహా పదవులు చేపట్టడం లో అంబేద్కర్ చేసిన కృషి ఆయన కల్పించిన హక్కుల ఫలితమే అని అన్నారు ప్రతి పౌరునికి జీవించే హక్కును రాజ్యాంగంలో కల్పించారని అన్నారు తన కుటుంబాన్ని త్యాగం చేసి ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు ఆయనను దేశంలో ఉన్న ప్రజలందరూ గౌరవించాలని అంబేద్కర్ అందరి వాడిగా స్వీకరించాలని అంబేద్కర్ స్ఫూర్తిగా కుల నిర్మూలనకు కృషి చేయాలని కోరారు .బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు జిత్తుగ సత్యనారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ ఒక కులానికి నాయకుడు కాదని దేశ ప్రజలందరకి నాయకుడని తెలిపారు అంబేద్కర్ దేశంలో ఉన్న ప్రతి వ్యక్తికి అన్ని విధాల హక్కులు కల్పించారని కొనియాడారు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారమే ఈ దేశం ముందుకు వెళుతుందని అన్నారు అంబేద్కర్ ను అవమానిస్తే రాజ్యాంగాన్ని దేశాన్ని అవమానించినట్టే అని కావున అంబేద్కర్ గురించి ప్రతి ఒక్కరు అధ్యయనం చేసి తెలుసుకోవాలని కోరారు.అధ్యక్షత వహించిన తులసి రావు మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి ప్రపంచంలో సింబల్ ఆఫ్ నాలెడ్జ్ గుర్తుగా అంబేద్కర్ గారిని ప్రకటించిందని ప్రపంచ అత్యుత్తమ మేధావులలో అంబేద్కర్ మొదటి వారని కొలంబియా యూనివర్సిటీ ప్రకటించడం మన దేశానికి గర్వకారణం అని అన్నారు అంబేద్కర్ జీవితాన్ని ప్రతి ఒక్కరు అధ్యయనం చేసి డాక్టర్ అంబేద్కర్ ఆశించిన సమాజం కొరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వివిధ సామాజిక వర్గ నాయకులు రుద్రరాజు దత్తుడు, ఉప సర్పంచ్ అర్ లక్ష్మి పతి రాజు. అల్లూరి సత్తిబాబు రుద్రరాజు బాబు శివయ్య కట్టా చంద్రరావు,వానర్ల వానర్ల వెంకటేశ్వర్లు,చింతలపూడి త్రిమూర్తులు డి ఏడుకొండలు సవరపు సంపద రావు బాపూజీ బొమ్మి శ్రీను కాశీ శ్రీను ఎస్ ప్రవీణ్ డి అఖిల్ కె కాబాలకృష్ణ పి సురేష్ ఐ రాంబాబు ఎస్ ప్రసాద్ బి భాను తదితరులు పాల్గొన్నారు

## రమణారావుకు మదర్ థెరిస్సా జాతీయ ప్రతిభా పురస్కారం




ఉప్పలగుప్తం (ప్రజా పాలన):విభిన్న రంగాలలో సామాజిక సేవలు అందించిన గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్,ఉదయ్ ఇన్ ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాబ్ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి పంచాయతీ జగ్గరాజుపేటకు చెందిన కుంచే రమణారావుకు మదర్ థెరిస్సా జాతీయప్రతిభాపురస్కారంలభించింది.ఫిలాంత్రోపిక్ సొసైటి ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా 112వ జయంతి వేడుకలను శుక్రవారం విజయవాడ హోటల్ ఐలాపురం కన్వెన్షన్ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రమణారావును సత్కరించి మదర్ థెరిస్సా జాతీయ ప్రతిభా పురస్కారాన్ని ఎమ్మెల్సీ మహ్మద్ రుహుల్లా చేతుల మీదుగా అందజేశారు.సమాజానికి సేవలు అందించడంలోనూ ప్రజల కష్టాలను తమ కష్టాలు గా భావించి సేవలు అందించడంలోనే నిజమైన తృప్తి ఉంటుందని ఎమ్మెల్సీ మహ్మద్ రుహుల్లా అన్నారు. కార్యక్రమంలో మదర్ థెరిస్సా జాతీయ ప్రతినిధి,అమెరికన్ యూనివర్సిటీ సౌత్ ఇండియన్ చాప్టర్ పీస్ అంబాసిడర్ డాక్టర్ అద్దంకి రాజా యోనా,సామాజిక ఉద్యమ నేత, డ్రీమ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు మేదర సురేష్,పుడమి సాహితీ వేదిక అధ్యక్షుడు డాక్టర్ చిలుముల బాల్ రెడ్డి,ఆకుమర్తి చిన్న, నెహ్రూ యువ కేంద్రం కోర్డినేటర్ వినోద్ కుమార్,ఈదా శామ్యూల్ రెడ్డి, షేక్ రసూల్,డాక్టర్ జల్లి విక్టర్ కుమార్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన వివిధ సామాజిక సేవకులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ప్రత్యేక సేవలు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఆగస్టు 26: రాజమహేంద్రవరం హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో అనాధలకు విభిన్న అవసరతలు కలిగిన వారికి సేవలు అందిస్తున్న హెల్పింగ్ హాండ్స్ సభ్యులు అభినందనీయం పాస్టర్ కిషోర్ అన్నారు.రాజమహేంద్రవరం హెల్పింగ్ హాండ్స్ సభ్యుడు జలంధర్ ఆధ్వర్యంలో గుడివాడ పట్టణంలోని యాజకులకు మరియు ప్రత్యేక అవసరతలు కలిగిన వికలాంగులకు ప్రత్యేక సేవలందించి నూతన వస్త్రాలను అందించారు. యాచకులకు ప్రత్యేక అవసరతలు కలిగిన వికలాంగులకు నిస్వార్థంతో సేవలందిస్తున్న హెల్పింగ్ హాండ్స్ సభ్యులు అభినందనీయులని పాస్టర్ కిషోర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం హెల్పింగ్ హాండ్స్ సభ్యులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి కళ్యాణ మండపం ఆవరణలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం



వినుకొండ ఆగష్టు 26 (ప్రజాపాలన ప్రతినిధి): వినుకొండ బోస్ బొమ్మ వద్ద గల శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి కళ్యాణ మండపం ఆవరణలో శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రతం అత్యంత వైభవంగా కనులు పండగగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హిమాలయ గురుదేవులు దివ్య ఆశీస్సులతో 171 మంది మహిళలతో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు వర పూజా వ్రతం నిర్వహించారు గురుదేవులు మాట్లాడుతూ శ్రావణమాసం వరపూజ యొక్క విశిష్టత గొప్పతనం వివరించారు అనంతరం భక్తులకు తాను దివ్య ఆశీస్సులు అందజేశారు ఈ కార్యక్రమంలో పెండ్యాల. మోహన్ రావు, కన్నా .అనంత. కోటేశ్వరరావు, కాశి ,సుధాకర్, బ్రహ్మం ,ఆంజనేయులు, కనిగండ్ల సువర్చల దేవి కే సునీత, అనురాధ, అలేఖ్య, భాగ్య లక్ష్మి, సంధ్య ,వరలక్ష్మి, రాణి ,సుశీల ,హైమావతి, ప్రియ, జీవనకుమారి, తదితరులు .పాల్గొని మధ్యాహ్నం12 గంటలకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.

## ఏపీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను రూపుమాపటానికి కృషి చేస్తుంది

### పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి




పల్నాడు జిల్లా, నరసరావుపేట. ఆగస్టు,26 :(ప్రజాపాలన ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్ద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశముల మేరకు ఏపి లో నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి కృషి చేస్తున్నదని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం నరసరావు పేట పట్టణం లోని భువన చంద్ర టౌన్ హాల్ నందు మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి, జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్, నరసరావు పేట నియోజక వర్గ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి లు హాజరయ్యారు. తొలుత నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణలలో శిక్షణ అందించి ఉద్యోగ మేళాలు నిర్వహించి ఉద్యోగాలు ఇప్పించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.దీనిలో భాగంగా మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. నరసరావు పేట నియోజక వర్గ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఉద్దేశించిన లక్ష్యం దిశ గా అడుగులు వేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 19 కంపెనీలు హాజరు అయ్యి నిరుద్యోగుల నుంచి దరకాస్తులు స్వీకరించింది. మొత్తం 1400 ఉద్యోగాలకు అవకాశం ఉండగా సమారు 500 మంది హాజరయ్యారు. వీరిలో ఉద్యోగాలకు ఎంపిక అయ్యే వారికి నియామక పత్రాలు అందజేస్తారని జిల్లా నైపుణ్యా అభివృద్ధి అధికారి షేక్ బాజీ బాబు తెలిపారు. ఈ కార్యక్రమం లో డి.అర్.డి.ఏ పి.డి. అదనపు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి సంజీవరావు, కోఆర్డినేటర్ రామాంజనేయులు,పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాలొగొన్నారు.

## టొబాకో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా వారి 22వ ఉత్తమ రైతుల అవార్డు కార్యక్రమంలో ఉత్తమ రైతు గా లక్ష్మీనారాయణ సతీమణి యనమదల లక్ష్మీ సౌజన్య



వినుకొండ ఆగష్టు 26 (ప్రజాపాలన ప్రతినిధి): టొబాకో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా వారి 22వ ఉత్తమ రైతుల అవార్డు కార్యక్రమం ఒంగోలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైట్ బర్లీ విభాగంలో అధిక దిగుబడి మరియు నాణ్యతతో కూడిన పొగాకు పండించినందుకు వినుకొండ పట్టణం కు చెందిన రైతు యనమదల లక్ష్మీనారాయణ సతీమణి యనమదల లక్ష్మీ సౌజన్య ని ఉత్తమ రైతు గా ఎంపిక చేసి వారిని వెండి గ్యాపికను మరియు 25 వేలు నగదు ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చైర్మన్ షరద్ టాండన్, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డి, కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మహేందర్ రెడ్డి మరియు జిపిఐ జనరల్ మేనేజర్ ప్రభాకర్, జీపీఐ అసిస్టెంట్ జనరల్ మ్యానేజర్ వై స్ పాటిల్, సినిర్ మ్యానేజర్లు అయిన సందీప్ ,బి రవి, మ్యానేజర్ రమేష్ రాజు మరియు ఇతర వ్యాపార సంస్థ ప్రతినిధులు మరియు రైతులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు పూర్తి వసతులు



భీమవరం, ఆగస్టు 26 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రభుత్వ హాస్టల్లో ఉండి చదివే విద్యార్థులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో వసతులు కల్పించిందని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టలులో చదివిన ఎంతోమంది విద్యార్థులు నేడు ఉన్నతస్థానంలో ఉన్నారని గుర్తుచేశారు. ప్రభుత్వం విద్య పరంగా పెద్దఎత్తున నిధులు ఖర్చుచేస్తుందని అన్నారు. కాబట్టి విద్యార్థులు హాస్టళ్ళలో ఉండే సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని బాగా చదువుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి గణపతిరావు, వార్డెన్లు కుసుమ, నాగమోహన్, సత్యవతులు పాల్గొన్నారు. అనంతరం ఆయన ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమావేశమయ్యారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసేదిశగా అధికారులు పనిచేయాలని గ్రంధి శ్రీనివాస్ ఆదేశించారు. చేసిన పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు బిల్లులు పెట్టాలని బిల్లులు పెట్టే విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. పంచాయతీరాజ్ శాఖ తరపున జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఆరా తీశారు. ఆర్డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బి శాఖల తరపున జరుగుతున్న పనుల వివరాలను తీసుకున్నారు ఈ సమావేశంలో డిఈలు ధనానంద్ స్వామినాయుడు, రామరాజు, ఏఈలు శ్రీనివాస్, శ్రీనివాస్ యాదవ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## జగనన్న ఇళ్ళ నిర్మాణాలపై సమీక్ష సమావేశం నిర్వ హించిన కమిషనర్ జయరాం



నందిగామ ఆగస్టు 26 ప్రజాపాలన ప్రతినిధి జగనన్న కాలనీలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం నిర్మించ తల పెట్టినది ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా తీసుకొని పూర్తి చేయాలని సంకల్పంతో ఉ న్నది ఈ కాలనీలు నందిగామ పరిచార ప్రాంతాల్లో కూడా ఉన్నాయి వీటిని నిర్మాణాలపై స్థానిక కమిషన ర్ జయరాం సచివాలయ సిబ్బంది మెప్మా అధికా రు లు తదితరులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో నిర్మాణాలు ఎంతవరకు జరిగాయి పూర్తయిన ఇళ్ళు ఎన్ని మొదటి దశలో ఉన్న ఇళ్ళు ఎన్ని పలు రకాల అంశాలపై అధికారులతో చర్చించా రు వీటిలో సమస్యలు ఏవైనా ఉంటే త్వరిత గతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు ఈ కా ర్యక్రమంలో సచివాలయ సిబ్బంది మెప్మా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మచిలీపట్నం లో కొనసాగుతున్న తనిఖీలు

మచిలీపట్నం టౌన్ : 26 ఆగస్టు ప్రజాపాలన:కృష్ణా జిల్లా మచిలీపట్నం లో శుక్రవారం నాడు అసంఘటిత బాలకార్మికుల బాల కార్మికుల గుర్తింపు భాగంగా ,జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల ప్రకారం,బస్టాండ్ రైల్వే స్టేషన్లలో తనిఖీలు చేసిన సీనియర్ సివిల్ జడ్జి పద్మ ,అనంతరం మీడియా తో మాట్లాడుతూ , జాతీయ న్యాయ సేవా అధికార.సంస్థ ఆదేశాల ప్రకారం శుక్రవారం నాడు తనిఖీ చేయడం జరిగింది దీనిలో కొంత అనుమానంగా ఉన్న వాళ్ళను ఆరా తీయడం జరిగింది. బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలన కోసం, ఇలా తనిఖీలు నిర్వహిస్తూ ఉంటాము అని, బాల కార్మికులను పనిలో పట్టుకోవడం కూడా నేరం అని అల చేసిన వారిని చెట్ట రీత్యా తగు చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.

# సేవకు ప్రతిరూపమైన సెయింట్ మదర్ థెరిస్సాను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి: పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్



పల్నాడు జిల్లా.ఆగస్టు 26. (ప్రజా పాలన ప్రతినిధి): సేవకు ప్రతి రూపం సెయింట్ మదర్ థెరిస్సా అని పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ గారు అన్నారు.స్థానిక నరసరావుపేటలోని పల్నాడు రోడ్ లో గల సెయింట్ మదర్ థెరిస్సా విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సెయింట్ మదర్ థెరిస్సా 112వ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ గారు ముందుగా సెయింట్ మదర్ థెరిస్సా విగ్రహానికి పూల గజమాలను వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మదర్ థెరిస్సా మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ లో డా.నాగోతు ప్రకాశ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించి రోగులకు ఉచితంగా మందులను అందజేశారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెయింట్ మదర్ థెరిస్సా 112వ జయంతి ఉత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సెయింట్ మదర్ థెరిస్సా విగ్రహ నిర్వాహకులు సెయింట్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వంకాయలపాటి రవి,తెలుగు సేవా సమితి అధ్యక్షులు డా.గోదా రమేష్ కుమార్ మరియు సెయింట్ మదర్ థెరిస్సా విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు మిట్టపల్లి రమేష్,గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్,డా.నాగోతు ప్రకాశరావు, డా.సింగరాజు సాయికృష్ణ,రాయల శ్రీనివాసరావు, పాదర్తి ప్రసాద్, భాగవతుల లక్ష్మీ నారాయణ(దుర్గా బాబు) ఆధ్వర్యంలో సెయింట్ మదర్ థెరిస్సా 112వ జయంతి కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని సెయింట్ మదర్ థెరిస్సా యుగోస్లోవియా దేశం నుండి కలకత్తాకు విచ్చేసి కుష్ఠు రోగులకు,అనాథలకు,వివిధ వ్యాధిగ్రస్తులకు సేవలందించారని ఆమె ప్రజలకు అందించిన విశిష్ఠ సేవలను గుర్తించి భారతదేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న ను ప్రభుత్వం అందించిందని సెయింట్ మదర్ థెరిస్సా ప్రజలకు అందించిన సేవలను కొనియాడుతూ నోబుల్ శాంతి బహుమతిని అందజేశారని సెయింట్ మదర్ థెరిస్సా జయంతి ఉత్సవాలను 24వ తేదీ నుండి ఈనెల 27 వరకు వృద్ధాశ్రమంలోని వయోవృద్ధులకు అన్నదాన కార్యక్రమం, ఏరియా ప్రభుత్వాసు పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ,మదర్ థెరిస్సా హాస్పటల్ లో ఉచిత వైద్య పరీక్షలతో పాటు అవసరమైన రోగులకు ఉచితంగా మందులను కూడా అందజేయడం, మదర్ థెరిస్సా గారి చరిత్రపై విద్యార్థినిలకు క్విజ్,వ్యాసరచన, డిబేట్ లలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం వంటి పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న మదర్ థెరిస్సా విగ్రహ నిర్మాణ కమిటీకి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామ న్నారు.ఈ కార్యక్రమంలో డా.నాగోతు ప్రకాశరావు,రాయల శ్రీనివాసరావు,భాగవతుల లక్ష్మీ నారాయణ(దుర్గా బాబు),పాదర్తి చలమయ్య,రాజారెడ్డి మాష్టార్, వాగ్దేవి విద్యాసంస్థల విద్యార్థినిలు పాల్గొని గులాబీలతో సెయింట్ మదర్ థెరిస్సాకినివాళులర్పించారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



భీమవరం, ఆగస్టు 26 (ప్రజాపాలన ప్రతినిధి) : పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆసంఘం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా భీమవరం కలెక్టరేట్ వద్ద పంచాయతీ కార్మికులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. గత ప్రభుత్వాలు పంచాయతీ కార్మికుల సంక్షేమంకోసం చేసిన జీవోలని అమలుచేయాలని, కనీసవేతనం ఇవ్వాలని, పంచాయతీ కార్మికులు అందర్నీ పర్మినెంట్ చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం జిల్లా నాయకులు ఇంటి వెంకటేశ్వరరావు, ఎం. ఆంజనేయులు మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి ఇప్పుడు పంచాయతీల్లో పనిచేస్తున్న వారందరినీ పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చారని మూడేళ్లు అవుతున్న హామీ హామీగానే ఉండిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలో అనేక పంచాయతీలలో నెలలతరబడి వేతనాలు పెండింగులో ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం పంచాయతీ కార్మికుల కోసం చేసిన జీవోలు అమలు జరగడంలేదని గుర్తింపు కార్డులు కానీ, కొబ్బరి నూనెలు, సబ్బులు, చెప్పులు యూనిఫామ్ వంటి సౌకర్యాలు గాని అమలు జరగడం లేదని అన్నారు. కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ టెండర్ వంటి పద్ధతుల ద్వారా కార్మికులు అనేక రకాలుగా నష్టపోతున్నారని అన్నారు. పంచాయతీ కార్మికుల సేవలు పొందుతున్న ప్రభుత్వం వారి సేవలను గుర్తించడంలో విఫలమవుతుందని తక్షణమే పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టరుకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజారెడ్డి, రమణ, బంగారు విజయ, శివకుమార్, శివరాం, రాజబాబు కాంద్రేగుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పోర్టిఫైడ్ బియ్యంపై మర్రిబంధం గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న ఎఫ్ సి ఐ అధికారులు



నూజివీడు (ప్రజా పాలన ప్రతినిధి): ''ఆజాదీకా అమృత మహోత్సవం''లో భాగంగా నూజివీడు మండలం మర్రిబంధం గ్రామంలో పోర్టిఫైడ్ బియ్యంపై గ్రామస్తులకు హనుమాన్ జంక్షన్లోని భారత ఆహార సంస్థ డిపో మేనేజర్లు సిహెచ్ కోట్యా నాయక్, ఈ రాంప్రసాద్ ల ఆధ్వర్యంలో గ్రామ సర్పంచి వడ్డాది లక్ష్మీ అధ్యక్షతన గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్లు మాట్లాడుతూ పోర్టిఫైడ్ బియ్యంను ప్లాస్టిక్ బియ్యం గా ప్రజలు అపోహలు పడవద్దని, ఈ బియ్యంలో ఉండే ప్రోటీన్లు, విటమినులైన బి12, ఫోలిక్ ఆమ్లం, సూక్ష్మ ధాతువైన ఇరన్ లు గర్భిణీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు ఉపయోగకరంగా ఉంటాయని వివరించారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అంగన్వాడి కేంద్రాలల్లో ఈ బియ్యం ను వినియోగిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేసే బియ్యంలో 50 కేజీ లకు 500 గ్రాములు పోర్టిఫైడ్ బియ్యం కలుపుతున్నామని తెలిపారు. గ్రామస్తులు కొందరు డాక్టర్లు ఇచ్చిన విటమిన్, ఇరన్ మందులు వాడవచ్చా అని అడుగగా, వాటిని కూడా వాడవచ్చని ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని డిపో మేనేజర్లు కోట్యా నాయక్, రాంప్రసాద్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ వడ్డాది త్రినాధ్ రావు, ఎంపియుపి స్కూల్ ప్రదానోపాధ్యాయుడు ఎం ఎస్వి సత్యనారాయణ, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు శ్యామల, పద్మ, సచివాలయ సిబ్బంది, భారత ఆహార సంస్థ హనుమాన్ జంక్షన్ శాఖ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమాచార శాఖకు కంప్యూటర్ బహుకరణ



భీమవరం, ఆగస్టు 26 (ప్రజాపాలన ప్రతినిధి) :దాతల సహకారం, మార్గం అనుసరణీయమని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సెవెన్ ఆలివ్స్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు, ఎన్జీవో జి.రీటా ఆర్థిక సహకారంతో జిల్లా సమాచారశాఖకు కలెక్టర్ ప్రశాంతి చేతుల మీదుగా కంప్యూటరును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ నూతన జిల్లాలో దాతల సహకారం ఎంతైనా అవసరమన్నారు. సంస్థ తరపున భవిషత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చెయ్యాలన్నారు. కంప్యూటరు అందజేసిన నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు జిల్లాను మరింత అభివృద్ధి చేయడానికి అందరి సహకారం ఎంతో అవసరమని ఈ సందర్భంగా తెలిపారు. సెవెన్ ఆలివ్స్ నిర్వాహకురాలు ఎన్జీవో, టీచర్. జి రిటా మాట్లాడుతూ ప్రభుత్వ సహాయ సహకారాలు ఉంటే మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వ ఆఫీసులకు అవసరమైన సామాగ్రి ఇవ్వడానికి ముందుకు వస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి డి. నాగార్జున్, ఎమ్.విజయ్ కుమార్, గుడ్ హెల్ప్స్ ఆర్గనైజేషన్ ఎన్జీవో తోకల రాజేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# భవాని మృతికి కారణమైన దోషులను అరెస్టు చేయాలి

## మాజీ ఎంపీ హర్షకుమార్ డిమాండ్




అమలాపురం (ప్రజా పాలన) :అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి పంచాయతీ కార్యదర్శి ఎస్టి మహిళా ఉద్యోగిని రొడ్డ భవాని మృతికి కారణమైన ప్రధాన నిందితుడు వైసిపి నాయకుడు ఉప్పలగుప్తం మండల ఎంపీపీ భర్త దంగేటి రాంబాబును వెంటనే అరెస్టు చేయాలని అమలాపురం మాజీ పార్లమెంటు సభ్యులు జీవీ హర్ష కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం కామనగరువు లో మృతి చెందిన భవాని కుటుంబాన్ని హర్ష కుమార్ పరామర్శించి భవాని మృతికి నివాళులర్పించారు భవాని భర్త వెంకటేశ్వరరావు మరియు కుటుంబ సభ్యులు దళిత ప్రజా సంఘాల నాయకుల ను భవాని మృతికి సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా హర్ష కుమార్ మాట్లాడుతూ భవాని మృతి కేసును ప్రజా ప్రతినిధుల ఒత్తిడితో పోలీసులు నీరు గార్చి భవానికి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు సంఘటన జరిగి 50 రోజులు గడిచినా కానీ ఇప్పటివరకు భవాని మృతికి సంబంధించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో ప్రధాన నిందితుడు రాంబాబును అరెస్టు చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు భవాని కేసును పోలీసులు తప్పుదోవ పట్టించే విధంగా రాంబాబుని అరెస్టు చేయడానికి ఆధారాలు లేవనడం హాస్యాస్పదం అని అన్నారు ఎస్సీ ఎస్టీ చట్టం పోలీసులు చదవాలని సూచించారు ఆ చట్టంలో ఎస్సీ ఎస్టీల పట్ల అగ్రకులాల వారు ఆగ్రహంగా చూసినా, ఎస్సీ ఎస్టీలను అసభ్య పదజాలంతో కులం పేరుతో దూషించిన దోషులను అరెస్టు చేయాలని ఉందని తెలిపారు ప్రధాన నిందితుడు దంగేటి రాంబాబు తను చెప్పిన చట్టవిరుద్ధమైన పనులు చేయలేదేనే ఆక్రోషంతో భవానీని భర్త వెంకటేశ్వరరావు సాక్షిగా అనేకసార్లు ''ఎరుకల దాన నీకెందుకే ఉద్యోగం వెళ్లి పందులు కాసుకో'' అని అనేకసార్లు కులం పేరుతో దూషించిన సంఘటనలు పోలీసులకు తెలియదా అని ప్రశ్నించారు దంగేటి రాంబాబు అతని అనుచరుల వేధింపుల వలనే అవమాన భారం భరించలేక భవాని ఆత్మహత్య చేసుకుందని తెలిపారు భవానిపై రాంబాబు చేసిన కుల వివక్షత వేధింపుల కోణంలో కేసును దర్యాప్తు చేయకుండా కేవలం సెల్ ఫోన్ ఆధారాలతో అప్పుల భారంతో భవాని మృతి చెందిందని స్వయంగా జిల్లా ఎస్పీ ప్రకటించడం దారుణమని అన్నారు ఇప్పటికైనా భర్త వాంగ్మూలం ఆధారంగా భవాని మృతి కి కారణమైన దంగేటి రాంబాబును ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఉప్పలగుప్తం మండలంలో బడుగు వర్గాలపై పెత్తందారీతనం చేస్తున్న ఒక కుల దురహంకారి రాంబాబును అరెస్టు చేయకుండా స్థానిక మంత్రి విశ్వరూప్ కాపాడడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు ఒక గేదె చనిపోతే గేదె గల ఆ కుటుంబాన్ని పరామర్శించి నష్టపరిహారం అందించిన మంత్రి తన నియోజకవర్గంలో ఒక గిరిజన మహిళ ఉద్యోగిని చనిపోతే ఇప్పటివరకు పరామర్శించక పోవడం భవాని మృతి దోషులను కాపాడుతున్నారని ప్రజలందరికీ అర్థమవుతుందని అన్నారు ఎస్సీ నియోజకవర్గంలో దళిత ఓట్లతో నెగ్గిన మంత్రి దళితులకు అండగా ఉండకుండా దళితులపై దాడి చేసే వారికి వత్తాసు పలకడం ఏమిటని రాష్ట్ర మంత్రి విశ్వరూప్ ను ప్రశ్నించారు రాష్ట్ర ప్రభుత్వం దళిత గిరిజనుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటుందని అందువల్లే ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతున్నాయని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక మంత్రి మరియు ఎంపీ భవాని మృతిపై స్పందించాలని భవాని మృతికి కారకులైన ప్రధాన నిందితుడు దంగేటి రాంబాబు మరియు అతని అనుచరులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని భవాని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దళిత గిరిజనులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు దోషులను అరెస్టు చేయని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా దళిత గిరిజనులతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి ఇసుక పట్ల రఘుబాబు దళిత నాయకులు బీర రాజారావు నూకపెయ్యి చిన్న గెద్దాడ బుద్ధరాజ్ వి సి కె పార్టీ జిల్లా అధ్యక్షులు బొంతు రమణ విద్యార్థి నాయకులు రేవు తిరుపతిరావు నాగాబత్తుల ప్రసాదరావు పాము సత్యనారాయణ ఎస్టి నాయకులు మానుపాటి రమేష్ భారతి అంజి మొగిలి సురేష్ తదితరులు పాల్గొన్నారు

## వేగంగా వంద పడకల ఆసుపత్రి నిర్మాణం



భీమవరం, ఆగస్టు 26 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలో నిర్మిస్తున్న వంద పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణపనులు వేగవంతంగా జరుగుతున్నాయని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భీమవరంలో వంద పడకల ఏరియా ఆసుపత్రిని నిర్మించడంవలన పశ్చిమగోదావరి జిల్లా ప్రజలందరికీ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లా పరిధిలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితుల ప్రాణాలను కాపాడడానికి ఏలూరు ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లాల్సి వస్తుందని అయితే ఈఆస్పత్రి దూరంగా ఉండడంతో మార్గమధ్యంలో క్షతగాత్రులు ఒక్కొక్కసారి ప్రాణాలు విడిచే బాధాకర సంఘటనలు కూడా జరుగుతున్నాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకునే తాను మొదటిసారి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో భీమవరంలో జరిగిన నగరబాటకు దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి వచ్చిన సమయంలో ఈ వందపడకల ఆసుపత్రి మంజూరుకోసం ప్రతిపాదించగా ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. అయితే తన తర్వాత నియోజకవర్గంలో అధికారంలోకి వచ్చిన పాలకులు ఈ ఏరియా ఆసుపత్రి నిర్మాణంవైపు దృష్టి సారించలేదని విమర్శించారు .తిరిగి తాను 2019 ఎన్నికల్లో రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే ఈ ఏరియా ఆసుపత్రి మంజూరు కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని అప్పటి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఆళ్ల నానీలను కలిసి ఈ ఆసుపత్రిని మంజూరు చేయించడంతో పాటు మొదటి విడతగా రూ.10 కోట్ల 15 లక్షల నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. రెండవ విడత నిధులు త్వరలోనే మంజూరు అవుతాయని అన్నారు. దీంతో ప్రస్తుతం పనులు జరుగుతున్నాయని తెలిపారు. భీమవరంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేయాలనే సంకల్పం నాలో ఉన్న నేపథ్యంలో ఈ ఆసుపత్రి నిర్మాణం కొరకు తన కుటుంబం ముందుకు వచ్చి నాలుగు ఎకరాల భూమిని కొనుగోలుచేసి మరీ ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని అన్నారు. నూతన పశ్చిమగోదావరి జిల్లా ప్రజలతో పాటుగా కృష్ణాజిల్లా సరిహద్దు మండల ప్రజలు కూడా ఆసుపత్రి సేవలను ఉపయోగించుకునే అవకాశం ఉంటుందన్నారు. రోగులకు అన్నిరకాల వైద్యానికి సంబంధించిన స్పెషలిస్టులు అత్యాధునికమైన వైద్య పరికరాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఇటీవలే భీమవరం ప్రభుత్వ ఆసుపత్రికి కేంద్ర ప్రభుత్వం రెండు అవార్డులు కూడా ప్రకటించడం జరిగిందని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వాసుపత్రుల వైద్యులు కృషి చేయాలని ఆయనకోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కొప్పర్తి వీర రాఘవులు, మద్దాల రమణ, నామన మహేష్, కోమటి రాంబాబు, కొమరాడ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అమలుపై అధికారులు సమన్వయంతో పనిచేయాలి: పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి



పల్నాడు జిల్లా, ఆగస్టు,26 : (ప్రజాపాలన ప్రతినిధి): పల్నాడు జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మండల అభివృద్ధి అధికారులు, తాహశీల్దార్లు, ఆయా శాఖల మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో (ఏ ఎం సి యు) ఆటోమేటిక్ మిల్క్ కలెక్షన్ యూనిట్స్ కు సంబంధించి స్థల సేకరణ, భవనాల గుర్తింపు కార్యక్రమం వేగవంతం చేయాలని శాఖల మండల అధికారులకు సూచించారు. నాడు నేడు ఫేస్ టు ద్వారా నిర్మించనున్న పాఠశాలల భవనాల సంబంధించి అన్ని రకాల అనుమతులు పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రివాల్వింగ్ ఫండ్ పై పలు సూచనలు చేశారు. డి ఆర్ డి ఏ మరియు మెప్మా అధికారులు జగనన్న ప్రజలందరికీ ఇల్లు పథకం ద్వారా ఇల్లు నిర్మించుకునే వారికి రుణాలు ఇప్పించడంతోపాటు త్వరిత గతిన లబ్ధిదారులతో నిర్మాణాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీటితోపాటు జగనన్న కాలనీలో మౌలిక వసతులు కల్పనకు అధికారుల సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. పనులు జరుపుతున్న తనిఖీలను చేయాలని ఆదేశించారు. గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో సందర్శకులకు ఇబ్బందులు లేకుండా జిరాక్స్ సెంటర్లు, టీ షాపులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. త్వరిత గతిన వీటన్నిటిని ఏర్పాటు చేయించడంతోపాటు తనిఖీ లు నిర్వహించి పరిశీలన చేయాలన్నారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్, ఆ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రమణారావుకు మదర్ థెరిస్సా జాతీయ ప్రతిభా పురస్కారం




విజయవాడ , ప్రజాపాలన ప్రతినిధి : ఉప్పలగుప్తం. విభిన్న రంగాలలో సామాజిక సేవలు అందించిన గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్,ఉదయ్ ఇన్ ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి పంచాయతీ జగ్గరాజుపేటకు చెందిన కుంచే రమణారావుకు మదర్ థెరిస్సా జాతీయ ప్రతిభా పురస్కారం లభించింది. ఫిలాంత్రోపిక్ సొసైటి ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా 112వ జయంతి వేడుకలను శుక్రవారం విజయవాడ హోటల్ ఐలాపురం కన్వెన్షన్ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమణారావును సత్కరించి మదర్ థెరిస్సా జాతీయ ప్రతిభా పురస్కారాన్ని ఎమ్మెల్సీ మహ్మద్ రుహుల్లా చేతుల మీదుగా అందజేశారు. సమాజానికి సేవలు అందించడంలోనూ ప్రజల కష్టాలను తమ కష్టాలు గా భావించి సేవలు అందించడంలోనే నిజమైన తృప్తి ఉంటుందని ఎమ్మెల్సీ మహ్మద్ రుహుల్లా అన్నారు. కార్యక్రమంలో మదర్ థెరిస్సా జాతీయ ప్రతినిధి,అమెరికన్ యూనివర్సిటీ సౌత్ ఇండియన్ చాప్టర్ పీస్ అంబాసిడర్ డాక్టర్ అద్దంకి రాజా యోనా,సామాజిక ఉద్యమ నేత, డ్రీమ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు మేదర సురేష్,పుడమి సాహితీ వేదిక అధ్యక్షుడు డాక్టర్ చిలుముల బాల్ రెడ్డి,ఆకుమర్తి చిన్న, నెహ్రూ యువ కేంద్రం కోర్డినేటర్ వినోద్ కుమార్,ఈదా శామ్యూల్ రెడ్డి, షేక్ రసూల్,డాక్టర్ జల్లి విక్టర్ కుమార్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన వివిధ సామాజిక సేవకులు పాల్గొన్నారు.


## చంద్రబాబుని చూస్తే జగన్ రెడ్డికి వెన్నులో వణుకు



విజయవాడ,ప్రజాపాలన అగస్టు26:చంద్రబాబుని చూస్తే జగన్ రెడ్డి కి వెన్నులో వణుకు పుడుతుందని రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర దుయ్యబట్టారు. శుక్రవారం తెదేపా జిల్లా కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమే మాట్లాడుతూ మా అధినాయకుడు చంద్రబాబు కుప్పం పర్యటనలో భాగంగా వైసిపి గుండాలు చేసిన అరాచక చర్యలు బ్లాక్ డే గా పరిగణించవచ్చు అన్నారు. చంద్రబాబు గారు తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో పర్యటిస్తున్న వైసీపీ మూకలు ఇంత అరాచకం సృష్టించడం ఏముందని ప్రశ్నించారు. ఈ వైసీపీ గూండాలను చంద్రబాబు పర్యటన లో పోలీసులు దగ్గరుండి పంపించినట్లు ఉన్నారు. పక్క జిల్లాల నుండి వచ్చిన వైసిపి గూండాలను పోలీసులు దగ్గరుండి గొడవలకు ప్రోత్సహించారని, రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ వైసీపీ కార్యకర్తలు లాగా పని చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రజల దగ్గరకు అసెంబ్లీ కి వెళ్ళాలంటే పరదాలు కప్పుకొని కర్ఫ్యూ వాతావరణం సృష్టించి భయం భయంగా వెళ్తున్నారని, మా నాయకుడు చంద్రబాబు ప్రజల కు ఎక్కడ ఇబ్బంది కలిగిన అక్కడకు ప్రతిపక్ష నాయకుడిగా వెళ్లి వారి బాధలు తెలుసుకుని వారికి అండగా నిలుస్తామని భరోసా కల్పించి పార్టీ తరఫున వారికి చేయూత అందిస్తున్నారని, ఇది చూసి భరించలేని జగన్ రెడ్డి చంద్రబాబు పై దాడులు చేయించడం, అలజడి సృష్టించడం లాంటి చిల్లర రాజకీయాలు చేస్తున్నాడు అన్నారు. ఈ సమావేశం లో రాష్ట్ర అంగన్వాడీ మీడియా కో ఆర్డినేటర్ బొప్పన నీరజ,మహిళ నాయకురాలు భూక్య సౌజన్య పాల్గొన్నారు.

# సినిమాస్పాట్!

## యంగ్ టాలెంటెడ్ కి ఛాన్స్ ఇస్తున్న మాస్ రాజా!



వెండితెరపై మంచి పేరు తెచ్చుకున్న సినిమాటోగ్రాఫర్ లు ఆ తరువాత దర్శకులుగా రాణిస్తున్న విషయం తెలిసిందే. రాజీవ్ మీనన్ నుంచి కె.వి. గుహన్ ల వరకు పలువురు సినిమాటోగ్రాఫర్ లు దర్శకులుగా తమదైన శైలి మూవీస్ ని తెరకెక్కించిన మంచి పేరు తెచ్చుకున్నారు.ఇదే బాటలో మరో యంగ్ అండ్ టాలెంటెడ్ సినిమాటోగ్రాఫర్ దర్శకుడిగా తన అదృష్టాన్నిమరోసారి పరీక్షించుకోబోతున్నాడు. గతంలో నిఖిల్ నటించిన 'సూర్య వర్సెస్ సూర్య' మూవీతో దర్శకుడిగా పరిచయం అయ్యాడు కార్తీక్ ఘట్టమనేని.అయితే ఈ మూవీ ఆశించిన ఫలితాన్ని అందించకపోవడంతో గత ఏడేళ్లుగా సినిమాటోగ్రాఫర్ గానే కొనసాగుతూ 'ప్రేమ ఇష్క్ కాదల్' కార్తికేయ ప్రేమమ్ (తెలుగు) ఎక్స్ ప్రెస్ రాజా నిన్నుకోరి చిత్ర లహరి.. రీసెంట్ గా 'కార్తికేయ 2' సినిమాలకు సినిమాటోగ్రాఫర్ గా వర్క్ చేసి మంచి పేరు తెచ్చుకున్నాడు. దాదాపు ఏడేళ్ల విరామం తరువాత మళ్లీ దర్శకుడిగా మెగా ఫోన్ పట్టబోతున్నాడు. ఇందులో మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించనున్నాడని తెలిసింది.రవితేజ నటించిన 'డిస్కోరాజా' ప్రస్తుతం నటిస్తున్న 'ధమాకా' సినిమాలకు కార్తీక్ ఘట్టమనేని సినిమాటోగ్రాఫర్ గా వర్క్ చేశాడు. తన వర్క్ నచ్చి రవితేజ దర్శకుడిగా అవకాశం ఇస్తున్నాడని చెబుతున్నారు. ప్రస్తుతం రవితేజతో 'ధమాకా' మూవీని నిర్మిస్తున్న పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ ప్రాజెక్ట్ ని నిర్మించబోతోంది. స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందనున్న ఈ మూవీకి 'ఈగిల్' అనే టైటిల్ ని ఫైనల్ చేశారట.ప్రస్తుతం రవితేజ బ్యాక్ టు డ్యాక్ నాలుగు ప్రాజెక్ట్ లలో నటిస్తూ బిజీగా వున్నాడు. సుధీర్ వర్మ డైరెక్ట్ చేస్తున్న 'రావణాసుర' వంశీ రూపొందిస్తున్న 'టైగర్ నాగేశ్వరరావు' త్రినాథరావు నక్కిన 'ధమాకా' చిత్రాలతో పాటు చిరు నటిస్తున్న 'వాల్తేరు వీరయ్య'లో కీలక అతిథి పాత్రలో రవితేజ నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ లలో ఇప్పటికే 'ధమాకా' పూర్తయింది. 'రావణాసుర' చివరి దశకు చేరుకుంది.'టైగర్ నాగేశ్వరరావు' షూటింగ్ దశలో వుంది. వీటి తరువాతే కార్తీక్ ఘట్టమనేని మూవీ సెట్స్ పైకి వెళుతుందట. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ కోసం విదేశాల్లో లొకేషన్స్ ని వెతుకుతున్నారట. అత్యధిక భాగం విదేశాల్లో షూటింగ్ జరగాల్సి వుండటంతో అక్కడి కీలక ఘట్టాల కోసం టీమ్ లొకేషన్స్ ని వెతికే పనిలో వుందని తెలిసింది.

### తెలుగు ఆడియెన్స్ ను నిరాశ పరిచిన "కోబ్రా" మేకర్స్!




విక్రమ్ నటించిన కోబ్రా ఆగస్టు 31, 2022న గ్రాండ్ థియేట్రికల్ విడుదలకు సిద్ధంగా ఉంది. అజయ్ జ్ఞానముత్తు దర్శకత్వం వహించిన ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్ నిన్న లాంచ్ చేయబడింది. ఈ ట్రైలర్ అందరినీ ఆకట్టుకోవడంతో పాటు విక్రమ్ని డిఫరెంట్ గెటప్‌లలో చూపించారు. సినిమా విషయానికి వస్తే, కోబ్రా తెలుగులో కూడా అదే రోజున విడుదల కానుంది. అయితే దురదృష్టవశాత్తు, మేకర్స్ తమిళ వెర్షన్‌తో పాటు తెలుగు ట్రైలర్‌ను విడుదల చేయలేదు.మేకర్స్ నుండి వచ్చిన ఈ చర్య చాలా మంది విక్రమ్ అభిమానులను నిరాశపరిచింది. వెంటనే రిలీజ్ చేసి తెలుగు రాష్ట్రాల్లో సినిమాను ప్రమోట్ చేయాలని కోబ్రా టీమ్‌ని కోరుతున్నారు. సెవెన్ స్క్రీన్ స్టూడియో బ్యానర్‌పై నిర్మించిన ఈ సినిమాలో విక్రమ్ సరసన కెజిఎఫ్ నటి శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటిస్తుంది. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సౌండ్‌ట్రాక్‌లు అందించారు.

## సమంత ప్లేస్ లో 'సీతారామం' సీత...!



కొన్నాళ్ల క్రితం నందిని రెడ్డి దర్శకత్వంలో సమంత ప్రధాన పాత్రలో ఒక లేడీ ఓరియంటెడ్ సినిమా రూపొందబోతున్నట్లుగా ప్రచారం జరిగింది. కారణం ఏంటో కానీ ఆ సినిమా ప్రచారం అయితే జరిగింది కానీ పట్టాలెక్కలేదు. అసలు ఆ సినిమా గురించి చర్చలు జరిగాయా అనే అనుమానాలు కూడా వ్యక్తం అయ్యాయి. ఇప్పుడు అదే ప్రాజెక్ట్ గురించి మళ్లీ చర్చ మొదలు అయ్యింది.నందిని రెడ్డి దర్శకత్వంలో వైజయంతీ మూవీస్ కు చెందిన స్వప్న సినిమాస్ వారు ఆ సినిమా ను నిర్మించేందుకు సిద్ధం అవుతున్నారట. అయితే సమంత ప్లేస్ లో తమ గత చిత్రం సీతారామం హీరోయిన్ మృనాల్ ఠాకూర్ ను కన్ఫర్మ్ చేసినట్లుగా సమాచారం అందుతోంది. ఒక మంచి కాన్సెప్ట్ ఓరియంటెడ్ మూవీగా నందిని రెడ్డి ఆ సినిమాను చేయబోతున్నట్లుగా సమాచారం అందుతోంది.సమంత బిజీగా ఉన్న కారణంగా ప్రస్తుతానికి నందిని రెడ్డి దర్శకత్వంలో సినిమా ను చేయడం సాధ్యం కాదని.. అందుకే ఆ స్థానంలో మృనాల్ ఠాకూర్ ను తీసుకు వచ్చినట్లుగా సమాచారం అందుతోంది. ఒక వేళ మృనాల్ ఠాకూర్ ఈ లేడీ ఓరియంటెడ్ సినిమా తో మరో విజయాన్ని టాలీవుడ్ లో తన ఖాతాలో వేసుకుంటే ఆమె స్థాయి స్టార్ హీరోయిన్ ల స్థాయికి పెరగడం ఖాయం.సీతారామం సినిమా కోసం చాలా తక్కువ పారితోషికం తీసుకున్న మృనాల్ ఇప్పుడు నందిని రెడ్డి సినిమా కోసం ఏకంగా కోటి రూపాయల వరకు పారితోషికం అందుకోబోతున్నట్లుగా సమాచారం అందుతోంది. సీతారామం సినిమా తో ఒక్కసారి గా టాలీవుడ్ సెన్సేషన్ అంటూ పేరు దక్కించుకుని వరుసగా ఆఫర్లు దక్కించుకుంటున్న మృనాల్ వెంటనే లేడీ ఓరియంటెడ్ సినిమా చేయడం కరెక్టా అంటూ కొందరు ప్రశ్నిస్తున్నారు.నటిగా మంచి గుర్తింపు దక్కించుకుని ఇప్పుడు కమర్షియల్ హీరోయిన్ గా టాలీవుడ్ లో జెండా పాతేందుకు ప్రయత్నిస్తున్న మృనాల్ ఠాకూర్ కి నందిని రెడ్డి లేడీ ఓరియంటెడ్ సినిమా ఎంత వరకు ఉపయోగదాయకం అవుతుంది అనేది చూడాలి. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని విషయాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.



### వైరల్ గా మారిన అనసూయ భరద్వాజ్ లేటెస్ట్ ట్వీట్స్.!


తెలుగు స్మాల్ స్క్రీన్ దగ్గర తన గ్లామ్ షో తో యాంకర్ గా తనదైన ముద్ర వేసుకున్న అనసూయ భరద్వాజ్ కోసం అందరికీ తెలిసిందే. అయితే అనసూయ అక్కడ వెండితెరపై కూడా క్లిక్ అయ్యింది. ఇక దీనితో పాటుగా పలు అంశాలకి సంబంధించి సోషల్ మీడియాలో కూడా అనసూయ విషయంలో కొన్ని కాంట్రవర్సీ ట్వీట్స్ కూడా వైరల్ అవుతూ వస్తుంటాయి.అలాగే తాజాగా ఆమె చేసిన కొన్ని ట్వీట్స్ సోషల్ మీడియాలో ఆసక్తిగా మారాయి. లేటెస్ట్ గా వచ్చిన ఓ సినిమా ఫలితాన్ని బట్టి ఈ ట్వీట్స్ చేసినట్టుగా అందరికీ అర్థం కాగా ఇప్పుడే ఎందుకు ఇలా చేయడం అని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## ఆఫర్ నిజమైతే బన్నీ ఫ్యాన్స్ కి పండగే!




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ 'పుష్ప' మూవీతో ప్రపంచ వ్యాప్తంగా భారీ క్రేజ్ ని సొంతం చేసుకున్నారు. ఈ మూవీలో తొలిసారి ఊర మాస్ పాత్రలో బన్నీ కనిపించడంతో పుష్పరాజ్ పాత్ర ప్రతీ ఒక్కరినీ విశేషంగా ఆకట్టుకుంది. సినిమాలోని శ్రీవల్లి పాటకు బన్నీ వేసిన ఫుట్ స్టెప్.. తగ్గేదేలే మేనరిజమ్..తనని ప్రపంచ వ్యాప్తంగా వైరల్ అయ్యేలా చేశాయి. పుష్ప సిగ్నేచర్ స్టెప్ ని ప్రముఖ క్రికెటర్లు హాలీవుడ్ స్టార్స్ సైతం అనుకరించడం రీల్స్ చేయడం తెలిసిందే.త్వరలోనే 'పుష్ప' సీక్వెల్ గా రాబోతున్న 'పుష్ప ది రూల్' ని ప్రారంభించబోతున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా చురుగ్గా జరుగుతున్నాయి. వచ్చే నెల నుంచి ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ని భారీ స్థాయిలో పట్టాలెక్కించబోతున్నారు.ఇటీవలే లాంఛనంగా పూజా కార్యక్రమాలు జరిపిన విషయం తెలిసిందే. ఇదిలా వుంటే బన్నీకి హాలీవుడ్ ఆఫర్ వచ్చినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. 'పుష్ప'లో బన్నీ నటనకు ఫిదా అయిపోయిన ఓ హాలీవుడ్ దర్శకుడు బన్నీతో ఓ సూపర్ హీరో మూవీని ప్లాన్ చేస్తున్నాడని వార్తలు వినిపిస్తున్నాయి. అల్లు అర్జున్ ఇటీవల తన ఫ్యామిలీతో కలిసి న్యూయార్క్ సిటీలో జరిగిన 'ఆజాదీకా అమృత్ మహోత్సవ్' వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యూయార్క్ లోని ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అసోసియేషన్ వారు నిర్వహించిన భారీ పెరేడ్ కు బన్నీ మార్షల్ గా వ్యవహరించారు.దీనికి సంబంధించిన సర్టిఫికెట్ ని న్యూయార్క్ మేయర్ అల్లు అర్జున్ కు అందించిన విషయం తెలిసిందే. అయితే బన్నీ న్యూయార్క్ లో వున్నాడని తెలిసి సదరు హాలీవుడ్ డైరెక్టర్ బన్నీని ప్రత్యేకంగా కలిశారని తన సినిమా గురించి చర్చించారని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈ వార్తలపై బన్నీ టీమ్ మాత్రం ఎలాంటి వివరణ ఇవ్వడం లేదు. ఇదే నిజమైతే బన్నీ ఫ్యాన్స్ కి పండగే అంటున్నాయి ఇండస్ట్రీ వర్గాలు. ప్రస్తుతం 'పుష్ప 2' షూట్ కోసం రెడీ అవుతున్న బన్నీ హాలీవుడ్ సినిమాకు సిద్ధమేనా? ..అయితే ఆ విషయాన్ని ఎందుకు ప్రకటించడం లేదు? .. అంటే ఇది కేవలం గాసిప్ మాత్రమేనా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## కంప్లీట్ గా లుక్ మార్చేసిన కిరణ్ అబ్బవరం!




యంగ్ హీరో కిరణ్ అబ్బవరం కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి వచ్చి సక్సెస్ అయిన నటుడు. కుర్ర హీరోల్లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును దక్కించుకున్నాడు. యూత్ ని అట్రాక్ట్ చేసే కథలతో మరింత దగ్గరవుతున్నారు. సీమ కుర్రాడు చిచ్చర పిడుగుల దూసుకుపోతున్నాడు. ఇప్పడిప్పుడే అగ్ర నిర్మాణ సంస్థల్లో అవకాశాలు సైతం అందుకుంటున్నాడు.'రాజా వారు రాణి గారు' మొదలైన అబ్బవరం ప్రయాణం దేదీవ్యమానంగా సాగిపోతుంది. తాజాగా ఈ యంగ్ హీరో కొత్త ఫోటో షూట్ లో స్టైలిష్ గా ఎలివేట్ అవుతున్నాడు. యంగ్ హీరో కళ్ల అద్దాలు..సూట్ లో సరికొత్త స్టైలిష్ లుక్ ఆకట్టుకుంటున్నాడు. పక్కనే ఓల్డ్ అంబాసిడర్ కార్ నుంచి వస్తోన్న పొగలు కంప్లీట్ బ్లాక్ లో షూట్ చేసిన వింటేజ్ లుక్ ఆద్యంతం అబ్బవరంని హైలైట్ చేస్తుంది.ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. యంగ్ హీరో అభిమానుల్ని ఆకట్టుకుంటుంది. ఈ లుక్ యంగ్ హీరోలో ఓ ఛేంజ్ అని చెప్పొచ్చు. ఇప్పటివరకూ స్క్రీన్ పై మాత్రమే కనిపించే కిరణ్ ఫోటో షూట్ తో కొత్త అవకాశాలకి దారి తేసే ఛాన్సుంది. అయినా సీమ హీరోకి అంతగా శ్రమపడాల్సిన పనిలేదు. పస్తుతం యంగ్ హీరో చేతిలో కొన్ని ప్రాజెక్ట్స్ లు ఉన్నాయి. గీతా ఆర్ట్స్ .. మైత్రి మూవీ మేకర్స్ లాంటి అగ్ర నిర్మాణ సంస్థలలో సినిమాలు చేస్తున్నాడు. మంచి కంటెంట్ ఉన్న కథలను ఎంపిక చేసుకుంటూ తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ని క్రియేట్ చేసుకునే నిరంతరం శ్రమిస్తున్నాడు.యంగ్ హీరోకి యువతలో ఇప్పుడిప్పుడే మంచి ఫాలోయింగ్ బిల్డ్ అవుతుంది. ఆ ఫాలోయింగ్ ని ఎన్ క్యాష్ చేసుకునే ఐడియాలజీని వర్కౌట్ చేసన్తూ ముందుకెళ్తున్నాడు. ఇటీవలే కిరణ్ 'సమ్మతమే' సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం'నేను మీకు బాగా కావాల్సినవాడిని' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఇప్పటికే రిలీజైన అయిన టీజర్.. పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. దీంతో సినిమాకి అన్ని వైపులా పాజిటివ్ బజ్ క్రియేట్ అవుతుంది.

## బెల్లంకొండ పెద్దబ్బాయి మరోటి సైన్ చేశాడోచ్



బెల్లంకొండ సురేష్ తన ఇద్దరు కొడుకులను కూడా హీరోలుగా పరిచయం చేశాడు. ఇప్పటికే పెద్దబ్బాయి బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వరుసగా సినిమాలు చేస్తూ ఉన్నాడు. ప్రస్తుతం ఏకంగా బాలీవుడ్ లో తెలుగు సూపర్ హిట్ చిత్రం 'చత్రపతి' ని రీమేక్ చేస్తున్న విషయం తెల్సిందే. రాజమౌళి సినిమా అది కూడా ప్రభాస్ పాత్రను బెల్లంకొండ బాబు చేస్తున్న నేపథ్యంలో ఆసక్తి నెలకొంది.చత్రపతి హిందీ రీమేక్ కు వి వి వినాయక్ దర్శకత్వం వహిస్తూ ఉండగా పెన్ స్టూడియో బ్యానర్ వారు హిందీ లో భారీ బడ్జెట్ తో ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇటీవలే షూటింగ్ పూర్తి అయిన ఈ సినిమా ను డిసెంబర్ లో విడుదల చేసే విషయమై చర్చలు జరుపుతున్నారు. మరో వైపు తెలుగు లో మరిన్ని సినిమాలను చేసేందుకు బెల్లంకొండ బాబు కథలు వింటూనే ఉన్నాడు.తాజాగా బెల్లకొండ సాయి శ్రీనివాస్ కొత్త సినిమాకు సైన్ చేశాడట. గతంలో నిఖిల్ హీరోగా రూపొందిన అర్జున్ సూరవరం సినిమాకు దర్శకుడిగా వ్యవహరించిన టిఎన్ సంతోష్ దర్శకత్వంలో ఒక సినిమాను చేసేందుకు బెల్లంకొండ బాబు ఓకే చెప్పాడు. వీరిద్దరి కాంబోలో సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది.తెలుగు లో రూపొందబోతున్న ఈ సినిమా ను పాన్ ఇండియా స్థాయి లో విడుదల చేసేలా సినిమా కాన్సెప్ట్ ఉంటుందని యూనిట్ సభ్యులు అంటున్నారు. ఒక వేళ చత్రపతి రీమేక్ సినిమా కనుక హిందీలో సూపర్ హిట్ అయితే సంతోష్ దర్శకత్వంలో రూపొందబోతున్న సినిమా ను హిందీలో డబ్ చేసి భారీ ఎత్తున విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి. మొత్తానికి బెల్లంకొండ సాయి శ్రీనివాస్ సాలిడ్ సూపర్ హిట్.. కమర్షియల్ బ్లాక్ బస్టర్ లేకుండానే వరుసగా బాక్సాఫీస్ వద్ద సందడి చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు. ఆయన ప్రస్తుతం చేస్తున్న సినిమాలు అయినా కమర్షియల్ గా బెల్లంకొండ బాబుకు బ్రేక్ ను ఇస్తాయా అనేది చూడాలి.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com